Regd : No. H. 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు 7 నయాపైసలు

ఆంధ్రజనత
చందా వివరాలు
1 సం॥ రూ. 27-00
6 నెలలు రూ. 14-00
3 నెలలు రూ. 7-00
మూడు నెలలు తక్కువ చందా స్వీకరించబడదు
వివరాలకు:
మేనేజర్,
ఆంధ్ర జనత
గాంధీ భవనం హైదరాబాద్

ఆంధ్రజనత

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

దేవీకథనూచదవండి
అంబను మీరూ కొలవండి
దేవీ మహాభాగవతము
శ్రీ జమలాపురం వేంకటరామయ్య గారు రచించినది
సచిత్రమైన నరిక్రొత్త కూర్పు. 8 రూ.
రాయలు అండ్ కో, కడప, మనదాసు

సంపుటి 5 హైదరాబాద్, శుక్రవారం 14-8-1959 సంచిక 53

పరిశీలకులను పంపాలని ఐక్యరాజ్య సమితికి విజ్ఞప్తి

లావోస్ ప్రభుత్వం నిర్ణయం

లండన్, ఆగస్టు 13

ఉత్తర వియత్నాంతో దానికి గల సరిహద్దులో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితిని పరిశీలించడానికిగాను పరిశీలకులను పంపవలసిందిగా లావోస్ ఐక్యరాజ్యసమితిని కోరనున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా నేడిక్కడ తెలియ వచ్చినది.

సమితి కార్యదర్శి శ్రీ డాగ్ హామర్ షెల్డ్‌కు స్వయంగా లావోస్ అభ్యర్థనను అందజేయటానికిగాను లావోస్ మాజీ రక్షణ మంత్రి శ్రీ సాననికోవ్ న్యూయార్క్ వెడుతున్నారు. ఆయన నిన్ననే వియంటియానాలో బైల్దేరారు.

లావోస్ నిర్ణయాన్ని బ్రిటన్‌కు పంపటానికిగాను లండన్‌లోని లావోస్ రాయభారి నిన్నటి దినం విదేశాంగ కార్యాలయానికి వెళ్ళినట్టు కూడా పై వర్గాలు తెలియ జేసినవి.

వార్త ఖండన

న్యూయార్క్, ఆగస్టు 14

ఉత్తర లావోస్ పరిస్థితిని గూర్చి మాట్లాడటానికి గాను కామన్ వెల్త్ సంబంధాల శాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. జె. వీరియిని ఉత్తర వియత్నాం పంపవలసిందిగా భారత ప్రభుత్వాన్ని సెక్రటరీ-జనరల్ శ్రీ డాగ్ హామర్ షెల్డ్ కోరినాడన్న వార్త నిజం కాదని ఐక్యరాజ్య సమితి ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియ జేసారు.

సిక్కిమ్, లడక్, భూటాన్ ప్రాంతాలపై చైనా కన్ను

లోక్‌సభలో వాయిదా తీర్మానాలు

భారత దేశానికి వ్యతిరేకంగా దుష్ప్రచారం: పెకింగ్ ప్రభుత్వానికి ఢిల్లీ అధిక్షేపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 13

భారతదేశాన్ని, భారతీయుల్ని సామ్రాజ్య వాదులుగా పేర్కొంటూ చైనా అధికార పత్రికలు సాగిస్తున్న భారత వ్యతిరేక ప్రచారం పట్ల నిరసనగా భారత ప్రభుత్వం జూలై 29వ తేదీన చైనా ప్రభుత్వానికి ఒక లేఖ పంపిందని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్ సభలో వెల్లడించారు.

"సిక్కిమ్ లడక్, భూటాన్ ప్రాంతాలను 'విముక్తి' చేయాలంటూ కమ్యూనిస్టు చైనా సాగిస్తున్న ప్రచారం 'విషయాన్ని గూర్చి' భారత దేశం భద్రతకు భంగకరంగా సరిహద్దులలో చైనా తన సేనలను సమీకరిస్తున్నట్టుగా వినవస్తున్న" వార్తలను గూర్చి సభలో ప్రవేశపెట్టిన రెండు వాయిదా తీర్మానాలపై ఒక ప్రకటన చేసినసందర్భంలో శ్రీ నెహ్రూ పై విషయాన్ని వెల్లడించారు.

పూర్తి సమాచారం ఇంకా తెలియటం లేదనీ, అయినప్పటికీ భారత ప్రభుత్వం తగిన జాగ్రత్తలో ఉందనీ శ్రీ నెహ్రూ అన్నారు.

"మనకి సంబంధించినంతవరకు మాక్ మోహన్ గీసినదే సరిహద్దు రేఖ-బడంబడిక రీత్యాగాని, వినియోగం హక్కురీత్యాగాని, భౌగోళిక రీత్యాగాని ముమ్మాటికీ అదే సరిహద్దు."

ఇండియా, చైనా సరిహద్దు విషయంపై శ్రీ నెహ్రూ ఇలా అన్నపుడు సభ్యులంతా పెద్దపెట్టున కరతాళధ్వనులు చేశారు.

పై విషయాలపై శ్రీ ఎ. బి. వాజ్‌పాయి (జన సంఘం), శ్రీ యు. ఆర్. పటేల్ (జన సంఘం) వాయిదా తీర్మానాలకు నోటీసు ఇచ్చినట్టు స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ సభవారికి తెలియజేశారు.

తీర్మానాలను చర్చకు అంగీకరించే విషయంపై మాట్లాడుతూ శ్రీ బ్రిజ్ రాజ్ సింగ్ (సోషలిస్టు) లడఖ్, టిబెట్, సిక్కిమ్, భూటాన్‌లను కలిపి ఒక ఫెడరేషన్‌గా ఏర్పాటు చేయటానికి ఒక పథకం తయారైనట్టు తోస్తున్నదని, ఈ ప్రాంతాలను విముక్తి చేయటానికి టిబెటన్లతో కొన్ని సంఘాలను కూడగడుతున్నట్టు పుకార్లు వినవస్తున్నాయనీ అన్నారు. భారత దేశం భద్రత దృష్ట్యా ఇది చాలా తీవ్రమైన విషయమని ఆయన అన్నారు.

బల్లలు గుద్దవద్దని ప్రతిపక్ష సభ్యులకు మీరు సలహా ఇచ్చారు. మరి వాళ్ళు (ప్రభుత్వ పక్ష సభ్యులు) అలా ఎందుకు చేస్తున్నారు?

స్పీకర్: ఎవరూ బల్లలు గుద్ది గోల చేయటం నాకు ఇష్టం లేదు. ఆర్డర్‌ను పాటించమని సభకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మంత్రి శ్రీ సంజీవయ్యగారు తిరిగి ప్రసంగించటానికి ఉపక్రమించగానే ప్రతిపక్షసభ్యులు అదేపనిగా కొద్ది నిమిషాల సేపు బల్లలు గుద్ది శబ్దం చేసారు.

కాంగ్రెస్ కమిటీలు కల్లుకొట్లరాబడి పై నేత్రపుక్కులుతున్నాయని శ్రీ గౌతు లచ్చన్న అన్నందుకు శ్రీ సంజీవయ్య ఆక్షేపణ తెలిపారు. అట్టువంటి విధంగా ధనం వసూలు చేసే మర్గాది కాంగ్రెస్ పార్టీకి పట్టలేదనీ, అంత దారుణమైన ఆరోపణలు చేయటం తగదనీ మంత్రి అన్నారు.

శ్రీ లచ్చన్న: నేను చెప్పినదాన్ని మార్చుకోలేను. మంత్రి గారిని సవాలు చేస్తున్నాను. కావలిస్తే కమిటీని వేయించండి, నేను రుజువు చేస్తాను.

సహకార సంఘాలకు నామినేషన్లను

(మిగతా 4 వ పేజీలో

కొత్త నిరాయుధీకరణ కమిషన్ స్థాపన

బ్రిటన్ ఆశాభావం

లండన్, ఆగస్టు 12

జెనీవాలో ఇటీవల అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు చర్చించిన కొత్త నిరాయుధీకరణ కమిషన్‌కు ఐక్యరాజ్య సమితికి పదో విధంగా సంబంధం కల్పించవచ్చునని బ్రిటన్ ఆశిస్తున్నట్టు ఇక్కడ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ అన్నారు.

ఇప్పుడున్న నిరాయుధీకరణ కమిషన్ సంఖ్యాబలం చాలా ఎక్కువగా ఉన్నదనీ, సంఖ్యను చాలావరకు తగ్గించాలని ఇటీవల అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు నిశ్చయించారు.

ఐక్య రాజ్య సమితితో సంబంధం లేకుండా ఉండేటట్టు నిరాయుధీకరణ కమిషన్‌ను ఏర్పాటు చేయటానికి నిశ్చయించారా అని ఒక విలేకరి ప్రశ్నించాడు

ఉత్తమమైన మార్గాన్ని అన్వేషించవలసిందిగా తాము సమితి కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్‌ను కోరినట్టు ఆయన సమాధానంలో తెలియ జేసారు.

విచారణ కమిటీలలో గవర్నర్‌కు సభ్యత్వం

లోక్‌సభ స్పీకర్ నిరసన

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ప్రభుత్వ ప్రతిపాదనలను విచారణ కమిటీలలో కేవలం స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడు లోక్ సభలో రూలింగ్ ఇచ్చారు.

పంజాబ్ గవర్నర్ శ్రీ ఎస్. వి. గాడ్గిల్ అధ్యక్షుడుగా ఉన్న ఇరిగేషన్, పవర్ కమిటీ గురించి సభలో కొన్ని ప్రశ్నలు వేసినప్పుడు స్పీకర్ పై రూలింగ్ ఇచ్చారు.

రాజ్యాంగ నేతలకు ఇలాంటి డిపార్టుమెంటల్ పని అప్పగించినట్టయితే సభలో వారిని విమర్శించటానికి అనుమతి ఇవ్వవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ స్పీకర్ అభిప్రాయాలను తత్సంబంధ శాఖకు తెలియజేస్తామన్నారు.

ఆగస్టు నెల 17 వ తేదీనుంచి సమ్మె జరపాలని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు నిశ్చయించారు. శిక్షణ ఏర్పాట్లను మెరుగు పరచాలని విద్యార్థులు కోరుతున్నారు.

పాటస్కార్ ఎవార్డు నిలిపివేత

లోక్‌సభకు తిరుత్తని ప్రజల విజ్ఞాపనపత్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ఆంధ్ర, మద్రాస్ సరిహద్దు సర్దుబాట్లకు సంబంధించి పాటస్కార్ ప్రకటించిన ఎవార్డును అయు పర్చకుండా నిలిపివేయాలని చిత్తూరు జిల్లాలో తిరుత్తని తాలూకాలోని ప్రజలు 574 మంది సంతకాలు చేసి అందచేసిన ఒక విజ్ఞాపన పత్రం నేడు లోక్ సభలో సమర్పించ బడినది.

"ఎవార్డు రెండవ పక్షంతో నిమిత్తం లేకుండా తప్పుడు అంకెలు, విపరీతమైన పటాలు ఆధారంగా తయారు చేయబడినదని" అందులో వారు పేర్కొన్నారు.

విజ్ఞాపనపత్రాన్ని తిరుత్తనితాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. వి. సెట్టి ప్రధానికి పంపించారు.

ప్రకృతి సత్యానికి విరుద్ధంగా, పొడిగా ఉన్న పాటస్కార్ ఎవార్డును అమలుపర్చినట్టయితే తిరుత్తని తాలూకాలోని తెలుగు వారికి అపారమైన నష్టం వాటిల్లుతుందని విజ్ఞాపన పత్రంలో పదేపదే పేర్కొనబడినది.

పాటస్కార్ ఎవార్డు ప్రకారం ప్రస్తుతం లోక్‌సభలో నిలిచి ఉన్న ఆంధ్ర-మద్రాస్ సరిహద్దు పట్ల బిల్లు ఆమోదించబడి చట్టరూపం ధరించినట్టయితే తిరుత్తని తాలూకాలో అత్యధిక భాగం, తెలుగు ప్రజలు మెజారిటీలో ఉన్న అనేక గ్రామాలు, తిరుత్తని పట్టణంతో సహా మద్రాస్ రాష్ట్రంలో కలిసిపోతాయి.

అనధికార తీర్మానాలు

అసెంబ్లీలో అనుమతి నిరాకరణ

హైదరాబాద్, ఆగస్టు 13

ఆంధ్రా యూనివర్శిటీ ఆవరణంలో ఒక చిన్న చౌను నిర్మించాలని స్వతంత్ర సభ్యుడు శ్రీ కాపిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రతిపాదించిన ఒక బిల్లును రాష్ట్ర శాసన సభ నేడు అనుమతించటాని కినిరాకరించింది. అసెంబ్లీలో నేడు అనధికార విషయాలు చర్చించబడ్డాయి.

ఆంధ్ర కౌన్సిల్ చట్టాన్ని సవరించాలని శ్రీ వి. శంకరయ్య ప్రతిపాదించిన మరో బిల్లును కూడా అసెంబ్లీ (అనుకూలంగా 41, ప్రతికూలంగా 80 ఓట్లు) అనుమతించడానికి నిరాకరించింది.

ఆంధ్రా యూనివర్శిటీ నిమిత్తం దాని ఆవరణంలో చిన్న చౌను నిర్మించ వలసిన అవసరం ప్రస్తుతానికి లేదని విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావు గారు అన్నారు. దేశంలోని ఇతర యూనివర్శిటీలలో అటువంటి దేమీ జరుగ లేదు. అయినప్పటికీ డిసెంబర్‌లో జరుగనున్న యూనివర్శిటీ సెనేట్ సమావేశంలో ఈ విషయం చర్చకు రావచ్చునని ఆయనన్నారు.

శ్రీ శంకరయ్య ప్రవేశ పెట్టిన బిల్లుకు సంబంధించి రెవెన్యూ మంత్రి

(మిగతా 4వ పేజీలో)

సూరత్ సమీపంలో పెట్రోల్ గని

సూరత్, ఆగస్టు 13

బొంబాయి- అహమ్మదాబాద్ రహదారి మార్గంలో సూరత్‌కు 32 మైళ్ల దూరంలో మాహులెజ్ వద్ద పెట్రోల్ కోసం లోతు త్రవ్వకాలు జరుగుతున్నాయి. గత 28 వ తేదీన 800 అడుగులలోతు త్రవ్వగా వాయువు బైటకు జిమ్మినది. త్రవ్వినచోటు మూసివేయడం జరిగినప్పటికీ అప్పుడప్పుడు వాయువు బైటకు వస్తున్నది.

కల్లుగీత సహకార సంఘాలకు కంట్రాక్టులు ఇచ్చే పద్ధతి

ప్రభుత్వ విధానంపై అసెంబ్లీలో తీవ్ర వాదోప వాదాలు

హైదరాబాద్, ఆగస్టు 13

గ్రామ గీత సహకార సంఘాలకు ఎక్సైజ్ కంట్రాక్టులు ఇచ్చే విషయమై ప్రతిపక్షాల వాయిదా తీర్మానంపై నేడు అసెంబ్లీ రెండు గంటల సేపు చర్చ జరిపిన సందర్భంలో ప్రభుత్వ ప్రతిపక్షాల మధ్య వాగ్యుద్ధం, సభ్యులు అదే పనిగా బల్లలు గుద్ది రభస చేయటం జరిగింది.

అధికార పక్షం అనుబంధ సంస్థలకు అనుకూలంగా ఉండేటట్టు, తెలంగాణాలో గీత సహకార సంఘాలకు ఎక్సైజ్ కంట్రాక్టులిచ్చే విషయాన్ని ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా ప్రకటించలేదని తీర్మానంలో ఆరోపించారు.

ప్రతిపక్షాల ఆరోపణలను ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ సంజీవయ్య గారు ఒకటొకటిగా ఖండిస్తూండగా ప్రభుత్వ, ప్రతిపక్షాల మధ్య వాదప్రతివాదాలలో ఉద్రిక్తత రెచ్చిపోయినది. ప్రభుత్వాన్ని అదే పనిగా తిట్టడమే ప్రతిపక్షాల అంతర్యమైతే వారిని నమ్మించటం కష్టమని మంత్రి అన్నారు.

కాంగ్రెస్ పార్టీకి మేలు చేకూర్చటం కోసం ప్రభుత్వ నిర్ణయాలను ప్రతిపక్షాలకు తెలియకుండా దాచి పెట్టారనే ఆరోపణను ఆయన ఖండించారు. ఎక్సైజ్ కంట్రాక్టుల విషయంలో కాంగ్రెస్‌గాని, మరో రాజకీయ పక్షం ప్రమేయంగాని ఎలావస్తుందో తెలియటం లేదనీ, ప్రభుత్వనిర్ణయం కాంగ్రెస్ పార్టీకి తెలియ జేసిన మాట నిజం కాదనీ ఆయన అన్నారు. ఎక్సైజ్ కంట్రాక్టుల విషయం ఇది వరకు యే సంవత్సరంలో ప్రకటించలేదని ఆయన వివరించారు. క్రిందటి నెల ప్రభుత్వం ప్రకటన చేయకపోవటంలో కొత్తఏమీ లేదు. ఇందులో రహస్యం అంత కంటే లేదు. నిజానికి కనీసం తాలూకాలో ఒక సహకార సంఘానికైనా కంట్రాక్టును ఇవ్వాలని తెలంగాణా ప్రాంతీయ సంఘం సూచించినది. ఆవిషయాన్ని వచ్చే యేడు పరిశీలిస్తామని ప్రభుత్వం ప్రాంతీయ సంఘానికి తెలియజేసినది. ప్రభుత్వ నిర్ణయం గీత పారిశ్రామికులకు తెలియదనటం నిజం కాదు. వారందరికీ విషయం తెలుసునని చెప్పటానికి మాకు చేరిన వేల దరఖాస్తులే నిదర్శనం అని శ్రీ సంజీవయ్య అన్నారు.

ఎక్సైజ్ కంట్రాక్టు ఇచ్చే విషయంలో తన గ్రామ సహకార సంఘం విషయాన్ని పరిశీలించమని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రావి నారాయణ రెడ్డి వ్రాసిన ఒక లేఖను శ్రీ సంజీవయ్య బైటకు తీసి చూపించారు. శ్రీ రావి నారాయణ రెడ్డి తనకు టెలిఫోన్ చేసినట్టు కూడా ఆయన వెల్లడించారు

శ్రీ రావి నారాయణ రెడ్డి: నేను ఉత్తరం వ్రాసిన మాట నిజమే. మరి మా గ్రామంలో కాంగ్రెస్ వాదులు తమ సంఘానికి కంట్రాక్టు వచ్చినట్టు చాటింపు డబ్బులు వసూలు చేసుకొన్నారు.

మంత్రి: ఎవరు డబ్బు చేసుకొంటారో మాకు బాగా తెలుసు. కమ్యూనిస్టులు ఎలా వసూళ్ళు చేస్తారో కూడా మాకు తెలుసు.

శ్రీ సంజీవయ్యగారి సమాధానం పట్ల వారి సూచకంగా కాంగ్రెస్ సభ్యులు బల్లలు గుద్ది, హర్షధ్వానాలు చేశారు.

డాక్టర్ చెన్నారెడ్డి: అధ్యక్షా!

చైనా ప్రధానిని అమెరికా ఆహ్వానించాలని సలహా

ఐసెన్‌హోవర్ తిరస్కృతి

హామింగ్‌టన్, ఆగస్టు 12

చైనా ప్రధాని చౌఎన్‌లైని అమెరికా ఆహ్వానించాలన్న సలహాను అధ్యక్షుల ఐసెన్ హోవర్, కాంగ్రెస్ సభ్యుడు చార్లస్ పోర్టర్ నేడు అన్నారు.

ఐసెన్ హోవర్, కృశ్చేవ్‌లు ఒకరి దేశాన్నొకరు సందర్శించటానికి అంగీకరించారన్న ప్రకటనను పురస్కరించుకొని ఐసెన్‌హోవర్, చౌఎన్‌లైలు కూడా అలాగే చేయాలని తాము సూచించామని ఆయన అన్నారు.

ఐసెన్‌హోవర్ ఇలా అన్నారట "కమ్యూనిస్టు చైనాను గుర్తించాలని, చౌఎన్ లైని ఆహ్వానించాలని మీరు ఇచ్చిన సలహాలను నేను అంగీకరించలేకుండా ఉన్నాను.

"దూర పాచ్యంలో మన ప్రస్తుత విధానాన్ని అనుసరించటం లాభదాయకంగా ఉన్నంతకాలం దానిలో మార్పులు చేయకూడదని నా విశ్వాసం"

ప్రజాశ్రేయస్సు దృష్ట్యా సమాచారం నిరాకరణ

నిర్ణయించ వలసినది మంత్రేనని లోక్‌సభలో స్పీకర్ రూలింగ్

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఏ సమాచారాన్ని వెల్లడించ వచ్చునా లేదా అన్న విషయాన్ని నిర్ణయించే అధికారం మంత్రికి ఉన్నదని ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఫలానా సమాచారం వెల్లడించ తగినది కాదని మంత్రి నిర్ణయించినప్పుడు స్పీకర్ కాదనలేడని ఆయన అన్నారు.

ఏ సమాచారాన్ని సభకు తెలియజేయ వలసిందిగా కోరే అధికారం సభాధ్యక్షునికి లేదా అని శ్రీ టి. సి. ఎన్. మీనన్ అడిగిన మీద టలించగలదని ఆమె అనుబంధ ప్రశ్నలకు స్పీకర్ పై విధంగా రూలింగ్ ఇచ్చారు. సమాధానంలో తెలియజేసారు.

షెడ్యూల్డ్ కులాలకు రాజ్యాంగ రక్షణ

పొడిగింపు విషయమై త్వరలో కేంద్ర నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 13

హరిజన, గిరిజనులకు రాజ్యాంగ రక్షణలను మరి 20 సంవత్సరాల కాలం పొడిగించే విషయమై రాష్ట్ర ప్రభుత్వాలనుంచి సూచనలు వచ్చిన వెంటనే కేంద్రం నిర్ణయం గైకొనగలదని దేశీయ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి వయొలెట్ ఆల్వా నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు.

రాజ్యాంగ రక్షణ విషయమై షెడ్యూల్డ్ తరగతుల సంస్థలు చేసుకొనే విజ్ఞప్తులను కూడా ప్రభుత్వం పరిశీలించగలదని ఆమె అనుబంధ ప్రశ్నలకు సమాధానంలో తెలియజేసారు.

టిబెట్‌లో భారత జాతీయులు కష్టనష్టాలు

నానాటికీ హెచ్చిపోతున్నాయని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 12

గడిచిన ఒకటి రెండు నెలల్లోను టిబెట్‌లోని భారత జాతీయులు, వ్యాపారస్తుల ఇబ్బందులు చాలా ఎక్కువైనాయని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ విషయంపై సభ్యులనుంచి వచ్చిన అనేక ప్రశ్నలకు సమాధానంగా టిబెట్‌లోని భారత జాతీయుల క్షేమాన్ని గూర్చి భారత ప్రభుత్వం ఇటు పెకింగ్‌లోని, లాసాలోని చైనా అధికారులకు పదే పదే తన ఆందోళనను తెలియజేసినదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ విషయంపై మూడు వారాల క్రితం ఆఖరిసారిగా ఒక సమగ్రమైన మెమొరాండం చైనా ప్రభుత్వానికి పంపబడినదనీ, ఇంత వరకు ఎటువంటి సమాధానమూ రాలేదనీ ఆయన అన్నారు.

భారత ప్రభుత్వం భారత జాతీయులని పేర్కొంటున్న వారిలో లడఖ్ ముస్లిములు, లడఖ్ బౌద్ధులు చాలా మంది ఉన్నారనీ, వారంతా భారత జాతీయులు కావాలని కోరుతున్నారనీ

(మిగతా 4వ పేజీలో)

స్వాతంత్ర్య దినోత్సవం

ఆకాశవాణి ప్రత్యేక కార్యక్రమాలు

హైదరాబాద్, ఆగస్టు 13

స్వాతంత్ర్య దినోత్సవ పండగ్గా ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినది.

ఆనాటి కార్యక్రమ విశేషాలివి:

ఉదయం 6-40 గంటలకు శ్రీ దేవుల పల్లి కృష్ణ శాస్త్రిగారు రచించిన పాట, ఆ తర్వాత "మాతృ వందనం" అనే బృంద గానం. 7-10 గంటలకు ఎర్రకోటలో పతాకావిష్కరణోత్సవం పై ప్రత్యక్ష వ్యాఖ్యానం. (ఢిల్లీ నుంచి రిలే). 8-30 గంటలకు "ఎగిరే బెండా" పిల్లలకోసం ప్రత్యేక కార్యక్రమం. ఆ తర్వాత "స్వతంత్ర పద్యాలు" అనే కార్యక్రమం. ఇందులో శ్రీ అద్దంకి శ్రీరామమూర్తి, శ్రీ బంధా కనక లింగేశ్వరరావు, శ్రీ కే. రఘురామయ్య, శ్రీ మాధవ పెద్ది సత్యం, శ్రీ మల్లాది సూర్యనారాయణ, శ్రీ వి. వి. రంగారావు, శ్రీమతి ఎ. పూర్ణిమ పాల్గొంటారు.

మధ్యాహ్నం 1-30 గంటలకు "స్వాతంత్ర్య గేయాలు" శ్రీ మంచాల జగన్నాథ రావుగారి ఆధ్వర్యాన బృంద గానం.

మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ మారెల్ల వేణుగోపాల రావు నాయకత్వాన ఏడు వయొలిన్ల వాయిద్యం. రాత్రి పది గంటలకు శ్రీ దాశరథి సమర్పించే "మహోదయ" అనే గేయ నాటిక.

సహకార చక్కెర ఫ్యాక్టరీల స్థాపనలో నిజామాబాద్‌కు ప్రథమ ప్రాధాన్యత

హైదరాబాద్, ఆగస్టు 13

తృతీయ ప్రణాళికా కాలంలో స్థాపించబోయే 100 సహకార చక్కెర ఫ్యాక్టరీలలో నిజామాబాద్ ప్రథమ ప్రాధాన్యత లభిస్తుంది.

కేంద్ర వ్యవసాయ, ఆహార మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ గత జూలై 31 వ తేదీన నిజామాబాద్‌ను సందర్శించి, ఫ్యాక్టరీ ప్రోత్సాహకులతో కలిసినప్పుడు పైవాగ్దానం ఇచ్చారు. ఈ ఫ్యాక్టరీ స్థాపనకు అవసరమయ్యే 12 లక్షల రుపాయలలో నుంచి వారు ఇంత వరకు 6.5 లక్షలు ప్రోగు చేశారు.

నిర్ణీత మొత్తం వసూలైన తర్వాత తమకు తెలియజేయాలని శ్రీ జైన్ కోరారు.

జైరెక్టర్ల బోర్డు ఆగస్టు 23 వ తేదీన సమావేశమై కేంద్ర మంత్రి హామీ దృష్ట్యా విధాలుల సేకరణ ఉద్యమాన్ని త్వరితం చేయటానికి భవిష్యత్ కార్యక్రమం సిద్ధపరుస్తారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 13

కామన్ వెల్త్ డెవలెప్‌మెంట్ బ్యాంకును నెలకొల్పే విషయం ఇంకా పరిశీలనలోనే ఉన్నదని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో శ్రీ రామకృష్ణన్ గుప్తా అడిగిన ప్రశ్నకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు.

మాక్సిసెక్ కూపన్లు మీరు కొన్నట్లయితే
ఉత్తమమైన క్లీనింగ్‌తోబాటు లభిస్తాయి
సర్వీస్ + డిస్కౌంట్
మీకు లభిస్తాయి
ఫ్యాషన్స్
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

గమనిక

"రక్త కన్నీరు" ప్రకటనలో రేట్లు, 5, 3, 2, 1, అని గమనించ గలరు.

కలెక్టరు కార్యాలయం, హైదరాబాదు జిల్లా
తేదీ -18-7-1959.

ప్రకటన

శిశువులకు, దుర్బలులైనవారికి ఆహార పదార్థాలుగా ఉపయోగపడే హార్లిక్స్, నెస్టోమాల్ట్, ఓస్టెర్ మిల్క్, ఒవల్టిన్, గ్లూకోస్, కాంక్ గేట్, డుమ్మెక్స్, లక్టోజన్ మొదలగువాటిని వాటి వినిమయదార్లకు సమంజసమైన ధరలకు లభింపజేయడానికై హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో వాటి పంపిణీకై ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించినదని జంట నగరాలలో వాటి వ్యాపారంచేసే వారికందరికి తెలియజేయబడుతున్నది. ఈ పథకం ముఖ్యాంశాలు ఇవి:—

1. వినిమయదారులై నిర్ణయింపబడిన ధర లేదా అమ్మకపు ధర, ఆ పదార్థాలను దిగుమతి చేసుకొని పంపిణీచేయువారు తీసుకొను ధరకు అమ్మకంపన్ను మినహాయించిన తరువాత 25 శాతాన్ని మించియుండకూడదు. టోకు అమ్మకందార్లు, చిల్లర అమ్మకందార్ల మధ్య లాభాలను పంచడం పంపిణీసంస్థల (డిస్ట్రిబ్యూటింగ్ ఏజన్సీ)కు వదలిపెట్టబడినది.

2. వ్యాపారస్థులందరూ హైదరాబాదు కలెక్టరుముందు ఒక ఒప్పందాన్ని వ్రాయవలసి ఉంటుంది. ఈ విధంగా ఒప్పందాన్ని వ్రాయువారికి మాత్రమే పంపిణీసంస్థలు యీపదార్థాలను సరఫరా చేస్తాయి.

3. ఒక్కొక్కరికి ఎంత సరుకు సరఫరా చెయ్యాలనేది ఆయా పంపిణీ సంస్థలే నిర్ణయించుకుంటాయి.

4. జంట నగరాలలో కలెక్టరు అధీనంలోని డిప్యూటీ తహసీల్దారు హోదాకు తక్కువగాని అధికారులందరికీ దుకాణాలను హఠాత్తుగా తనిఖీ చేయడానికి అధికారం వుంది. ఈ పథకం పటిష్టంగా అమలుజరగడానికై ఇది ఉద్దేశింపబడింది.

5. ఈ పద్ధతుల ఉల్లంఘన జరిగినప్పుడు ఒప్పందం రద్దు చేయబడగలదు. దానిలో పేర్కొనబడిన మేరకు జరిమానా విధింపబడగలదు.

ఈ పథకం 15-7-1959 వ తేదీనుంచి అమలులోనికి వస్తుంది.

(సం.) కలెక్టరు తరఫున
హైదరాబాదు జిల్లా.

వికారి నామ సంవత్సరం
శుక్రవారం, ఆగస్టు 14, 1959
శ్రావణ శుద్ధ ఏకాదశి
ఏకాదశి రా॥ 1-28
శ్రవణ ఉ॥ 9-27
వర్జ్యం సా॥ 4-53 మొ॥ 6-28కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు : 4950

శుక్రవారం, ఆగస్టు 14, 1959

యు. పి. కాంగ్రెస్ వ్యవహారాలు

ఉత్తర ప్రదేశ్ శాసన సభలో డాక్టర్ సంపూర్ణానంద మంత్రి వర్గానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష సభ్యులు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు 98 మంది కలిసి డాక్టర్ సంపూర్ణానందలో తమకు "పూర్తిగా విశ్వాసం" లేదని ప్రకటించటంతో ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలు చాలా ముదిరి పోయినట్టు భావించవచ్చు. ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్‌లో ఏడాది క్రితం ముఠా రాజకీయాలు తల ఎత్తినవి; పార్టీలో చీలికలు, తీవ్ర అభిప్రాయభేదాలు ఏర్పడినవి. మంత్రులు పార్టీ సమావేశాలలో యథేచ్ఛగా తమ అభిప్రాయాలను ప్రకటించ వచ్చునా అనే విషయంపై పెద్ద వివాదం లేచినప్పుడు, ఈ రాజకీయ తుఫానుకు అంకురార్పణ జరిగింది. ఆ వివాదానికి ఏదో సమాధానం చెప్పారు. కాని పార్టీలో విభేదాలు మాత్రం అణగారలేదు. దానికి కారణం, ఏమిటంటే ఆ వివాదం వల్ల తుఫాను చెలరేగలేదు, తుఫాను తప్పనిసరి కనుక వివాదం ఏర్పడింది. తుఫానుకు అసలు కారణాలు వేరు. ఈ కారణాలేమిటో లోతుగా పరిశీలించి, వాటి నివారణకు చర్యలు తీసుకొంటేనే గాని, ఏదో ఒక రూపంలో ఈ విభేదాలు కలవర పరుస్తూనే ఉంటాయి. నిజానికి, గత ఏడాది నుంచి ఇదే జరుగుతున్నది. చిరుగులకు కుట్లువేయటం వంటి ప్రయత్నాలు జరుగక పోలేదు. కాని వాటివల్ల తాత్కాలిక ఉపశాంతేకాని వేరే ఫలితం లేక పోయింది.

ఈలోగా వ్యాధి మరింత తీవ్ర రూపం ధరించినది. మొన్న మంత్రి వర్గానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాల వారు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించినప్పుడు తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు తీర్మానానికి ప్రతికూలంగానే ఓటుచేసి, మంత్రి వర్గాన్ని నిలబెట్టారు. కాని వారంతా కలిసి ముఖ్య మంత్రిలో విశ్వాసం లేదని ఒక ప్రకటన చేయటం వల్ల వారు ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు చేయటానికి విలువ లేకుండా పోయింది. నిజానికి ఈ ప్రకటన సహించరాని ఒక విషమ పరిస్థితిని తెచ్చి పెట్టింది. తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు పార్టీ క్రమ శిక్షణకు అనుగుణంగా వ్యవహరించారని చెప్పటానికి వీలులేదు. అసెంబ్లీలో ప్రభుత్వంపై నిశితంగా విమర్శించటాన్ని, ముఖ్య మంత్రిలో విశ్వాసం లేదని ప్రకటించటాన్ని ఏ పార్టీ నాయకుడు సహించజాలడు. అటువంటి ప్రవర్తనను సహించినట్లయితే, పార్టీ పటిష్ఠత తీవ్రంగా దెబ్బతినక తప్పదు.

ముఖ్య మంత్రి శ్రీ సంపూర్ణానంద అయితే తనపై విశ్వాసం లేదని ప్రకటించిన కాంగ్రెస్ ప్రముఖులకు సంజాయిషీ నోటీసులు జారీచేశారు కాని, ఇది కేవలం పార్టీ క్రమ శిక్షణకు సంబంధించిన విషయంగా పరిగణించటం, క్రమశిక్షణ చర్య ద్వారా దీనిని పరిష్కరించగలమని భావించటం ఘోరమైన పొరపాటు కాగలదు. ఈవిధమైన వైఖరి పార్టీ విచ్ఛిన్నానికి దారి తీసే ప్రమాదం ఉన్నది. యు. పి.లో కాంగ్రెస్ విచ్ఛిన్నమైతే, అది తుదకు ఆ రాష్ట్రంలోనే గాక మొత్తం దేశంలోనే తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చు. పండిట్ గోవింద వల్లభ పంత్ కేంద్రానికి వెళ్లిన తర్వాతనే యు. పి. కాంగ్రెస్ వ్యవహారాలు అల్లకల్లోలమైన వస్తువిషయం గమనార్హం. ప్రస్తుత విషమ పరిస్థితికి నాయకత్వ లోపమే ముఖ్యకారణమని స్పష్టంగా తెలుస్తూనే ఉన్నది. నాయకత్వానికి, పార్టీ క్రమశిక్షణకు అవినాభావ సంబంధం ఉన్నది. దృఢమైన నాయకత్వం ఉన్నచోట్ల ఇటువంటి గృహచ్ఛిద్రాలు ఏర్పడటం జరగదు. ఒకటి రెండు మినహా రాష్ట్రాలలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలకు దృఢమైన నాయకత్వం లభించలేదనే చెప్పాలి. పదవీ వ్యామోహపరులపట్ల, వ్యక్తిగత ద్వేషాలతో వ్యవహరించేవారిపట్ల, ముఠా రాజకీయవాదులపట్ల అధిష్ఠానవర్గం దృఢమైన, కచ్చితమైన వైఖరిని అవలంబించకపోవటం వల్ల నాయకత్వంవహించినవారు అనేక చిక్కులను ఎదుర్కొనవలసి వస్తున్నది. పది ఏమైనప్పటికీ, అధిష్ఠాన వర్గం క్రమశిక్షణా రాహిత్యంఅనేసమస్యకు శాశ్వత పరిష్కార మార్గాన్ని అన్వేషించవలసి ఉన్నది. వ్యక్తుల కన్న సూత్రాలకు ఎక్కువ విలువ ఇచ్చినప్పుడే పార్టీ దెబ్బతినకుండా ఉంటుంది. పార్టీ సభ్యులనైతికస్థాయి దిగజారటం వల్లనే పదేపదే ఇటువంటి విషమ పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తున్నది కనుక, అధిష్ఠానవర్గం నైతిక స్థాయిని పెంచటానికి కృషి చేయవలసి ఉంటుంది.

సమైక్య ప్రణాళికతో ఎన్నికలలో ప్రతి పక్షాల పోటీ

సంబూద్రిపాద్ అనుమానం

కొట్టాయం, ఆగస్టు 12

కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ ఇక్కడ ఒక సభలో మాట్లాడుతూ తమ మంత్రి వర్గం బర్తరఫ్ కావటం ప్రతిపక్షాల వారికి గెలుపుకాదని అన్నారు.

వారి ఉద్యమం స్వయంగా మంత్రి వర్గాన్ని పతనంచేయలేక పోవటం, కాంగ్రెస్ పార్టీని, విమోచన సమర సమితిగా ఏర్పడిన తదితర ప్రతిపక్ష పార్టీలు పరువు కాపాడటానికి కేంద్రం జోక్యం చేసుకోవలసి రావటం వారికి ఒక విధంగా పరాజయమేనని ఆయన అన్నారు.

అసెంబ్లీలో మెజారిటీ పక్షం విశ్వాసాన్ని కలిగి ఉన్న మంత్రి వర్గాన్ని బర్తరఫ్ చేయటం పార్లమెంటరీ సాంప్రదాయం కాదని ఆయన అన్నారు. ఇదంతా చూస్తే ఇతర రాష్ట్రాలలో కూడా ఇలాగే జరగవచ్చునని అనిపిస్తున్నదని ఆయన అన్నారు.

కేరళ ప్రతిపక్ష పార్టీలు ఉమ్మడి ప్రణాళికతో ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీని ఎదిరిస్తాయనటం సందేహాస్పదమని ఆయన అన్నారు. ఒక వేళ వారు ఒక ప్రణాళికతో పోటీ చేసి పదవిలోకి రావటం సంభవించినా ఆ ప్రణాళికను వారు అమలు పరుస్తారా అన్న విషయం కూడా సందేహాస్పదమేనని ఆయన అన్నారు.

శ్రీ నంబూద్రిపాద్ ఈరోజు సాయంకాలం ఇక్కడికి వచ్చినప్పుడు ఆయనకు ఘన స్వాగత మిర్వబడింది.

కేరళ రాష్ట్ర ప్రజల విజయానికి అభినందనలు

వచ్చే 17 వ తేదీన తీర్మానంపై బొంబాయి కార్పొరేషన్ చర్చ

బొంబాయి, ఆగస్టు 13

శాంతియుతంగా, అహింసాయుతంగా పోరాటాన్ని సాగించినందుకు కేరళ ప్రజలను అభినందిస్తూ ఒక తీర్మానాన్ని బొంబాయి కార్పొరేషన్‌లో నలుగురు సభ్యులు ప్రతిపాదించారు.

తీర్మానంపై కార్పొరేషన్ ఆగస్టు 17 వ తేదీన చర్చ జరుపుతుంది.

కేరళలో సాధ్యమైనంత త్వరగా ఎన్నికలను జరపాలని తీర్మానంలో విజ్ఞప్తి చేసారు.

కేరళ వ్యవహారంపై కార్పొరేషన్‌లో తీర్మానంరావటం ఇది రెండవసారి.

మొదటి సారిగా గ్రిందటి నెల కాంగ్రెస్ సభ్యులు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. కేరళలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఆ తీర్మానంలో విజ్ఞప్తి చేయటంజరిగింది.

గ్రిందటి వారం అదే తీర్మానంపై చర్చ జరిగినప్పుడు ప్రజాసోషలిస్టులతో రాదాలు కారణంగా సంయుక్త మహా విద్యార్థి సమితి నాయకుడు శ్రీ ఎం. విఠ్ఠల్ రాజీనామా చేసారు. ఆ తర్వాత దోషి ఆయన రాజీనామాను ఉపసంహరించుకున్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 12

టోక్యోలో మైనిచి న్యూస్ పేపర్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన 5 వ అంతర్జాతీయ చిత్ర కళా ప్రదర్శనంలో భారతీయ చిత్రానికి బహుమతి లభించినది.

ఉత్తర లావోస్‌లో పోరాటం

సమితి పరిశీలకులను నియమించాలని బ్రిటన్ ప్రతిపాదించే సూచన

లండన్, ఆగస్టు 13

లావోస్‌లో పరిస్థితిని పరిశీలించటానికి గాను ఐక్యరాజ్య సమితి పరిశీలకులను నియమించాలని బ్రిటన్ సూచించ నున్నట్టు ఇక్కడ వార్తలు ప్రచారంలో ఉన్నాయి.

లావోస్ సమస్య పరిష్కారానికి బ్రిటిష్ ప్రతిపాదన దాదాపుసిద్ధమైనట్టే బ్రిటిష్ ప్రతిపాదనను బహుశా ఈ వారంలోనే బ్రిటన్‌కు పంపిస్తారు.

రష్యా ఈ ప్రతిపాదనను అంగీకరించిన పక్షంలో బ్రిటన్, రష్యాలుకలసి సమితి, వెనుకటి కమిషన్ సభ్యులకు ఇదే ప్రతిపాదనను తెలియజేస్తాయి.

1954 వ సంవత్సరంలో జెనీవా సమావేశంలో బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు అధ్యక్షస్థానాన్ని పంచుకొన్నాయి.

ఉత్తర వియత్నాం ప్రధాని విజ్ఞప్తి

లావోస్‌పై అంతర్జాతీయ పరిశీలక మిషన్‌ను పునరుద్ధరించేటందుకు కృషి చేయాలని ఉత్తర వియత్నాం ప్రధాని శ్రీ ఫామ్ వాన్‌డాంగ్ నేడు ఇండోనీషియా, కంబోడియా, బర్మా దేశాలకు విజ్ఞప్తి చేసారు.

గత 8 వ తేదీన పై విధంగా విజ్ఞప్తి చేస్తున్నట్టు పేర్కొన్న సందేశాలను ఆయన మూడు దేశాలకు పంపించారు.

కమిషన్ వ్యవహారాలను పునరుద్ధరించటం వల్ల జెనీవా ఒప్పందం సక్రమంగా అమలు జరగ గలదనీ, ఇండో చైనాలో సుస్థిర శాంతి ఏర్పడగలదనీ ఆయన ఆశాభావం ప్రకటించారు.

అమెరికా "సామ్రాజ్య వాదులు" లావోస్ లోకి జోలెడన్ని ఆయుధాలను, అనేక మంది సైనికులను దిగుమతి చేసారని ఆయన ఆరోపించారు.

ఉత్తర లావోస్‌లో పోరాటం లేదట

ఉత్తర లావోస్‌లో పోరాటం జరగటం లేదని అమెరికా ఫ్రాన్స్, బ్రిటన్ సైనికాధికారులు గత సోమవారం నాడు వార్తలు పంపారని బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి టోకరు వెల్లడించారు.

ఉత్తర లావోస్‌లోకి రాయల్ సైనిక దళాలు మరికొన్ని చేరాయి. పోరాటం జరిగినట్టు వార్తలు వచ్చిన ప్రాంతాలలో సైనికాధికారులు పర్యటించారు.

సోమవారం నాటికి పోరాటం జరగటం లేదనీ, మళ్ళీ కొత్తగా యుద్ధకార్యకలాపాలు ప్రారంభమయ్యే ప్రమాదం లేకపోలేదనీ అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ సైనికాధికారులు తెలియ జేసారు.

ఉత్తర దిశగా కమ్యూనిస్టు సైనికులకు, రాయల్ సైనికులకు మధ్య ఘర్షణ జరుగుతున్న పరిస్థితిని గూర్చి బ్రిటన్ త్వరలో ఒక ప్రతిపాదన చేయగలదని విదేశాంగశాఖ ప్రతినిధి తెలియజేసారు.

విదేశ యాత్రల నిమిత్తం అమెరికన్లు వెచ్చించిన ధనం

న్యూయార్క్- 1958 లో విదేశ పర్యటనల నిమిత్తం 200కోట్ల డాలర్లను అమెరికన్లుఖర్చుచేశారని నేషనల్ ఇండస్ట్రియల్ కాన్ఫరెన్స్ బోర్డుప్రకటించింది. ఈ ధనంలో మూడవవంతు రాకపోకలప్రయాణ ఖర్చుయింది. అమెరికాకు ఇరుగు, పొరుగున ఉన్న కెనడా, మెక్సికో దేశాలకు యాత్రీకులలో చాల మంది సందర్శించారు. వారు ఆ రెండు దేశాలలో దేశానికి 38 కోట్ల డాలర్లదాకా ఖర్చు పెట్టారు. ఇటలీది మూడవ స్థానం. అక్కడ అమెరికన్ యాత్రీకులు 9 కోట్ల 90 లక్షల డాలర్లు వెచ్చించారు.

తూర్పు జర్మనీ నుంచి టీచర్ల పలాయనం

వాషింగ్టన్, ఆగస్టు 13.

తూర్పు జర్మనీ నుంచి పశ్చిమ జర్మనీకి 1954 మొదలుకొని 1958 వరకు పోలుసు 2520 మంది బోధన ఉపాధ్యాయులు పలాయనం చేశారని, అయిదుగురు సభ్యులతో కూడిన ఒక అంతర్జాతీయ సంఘం ఇక్కడొక నివేదిక వెలువరించింది.

ఈ సంఘంలో పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండ్, బెల్జియమ్ దేశాలవారు సభ్యులుగా ఉన్నారు. తూర్పు జర్మనీలో ఉపాధ్యాయులు ఎటువంటి హింసలు పడుతున్నారో ఈ నివేదికలో వర్ణించారు. ఈ నివేదిక ప్రపంచ ఉపాధ్యాయమండలికి పంపారు.

అమెరికా పారిశ్రామిక వ్యవస్థలో లఘు పరిశ్రమల కీలక పాత్ర

అమెరికా పారిశ్రామిక వ్యవస్థలో లఘు పరిశ్రమలకు స్థానం లేదని చాలామంది భావిస్తుంటారు. ఇది నిజం కాదు. భారతదేశంలో వలెనే అమెరికాలో చిన్న పరిశ్రమలు పారిశ్రామిక వ్యవస్థకు పుష్టినిచ్చేవిగా ఉంటున్నవి.

అమెరికన్ లఘు పరిశ్రమల ప్రదర్శనం చూస్తే, కొద్దిపాటి పెట్టుబడులతో ఎవరి పెరటిలో వారు నిర్వహించుకొనే కుటీర పరిశ్రమలు అమెరికన్ స్వేచ్ఛా వ్యాపార వ్యవస్థకు వెన్నెముక వంటివని స్పష్టమవుతుంది. ఈ చిన్న పరిశ్రమలు అమెరికాలో పారిశ్రామిక అభివృద్ధికి చైతన్యం చేకూర్చినవి. కనుక ఈ లఘు పరిశ్రమల ప్రదర్శనం భారత దేశపు పరిశ్రమల అభివృద్ధికి సైతం తోడ్పడుతుందనవచ్చును.

అమెరికా ప్రభుత్వం భారత దేశపు పంచవర్ష ప్రణాళిక లక్ష్యాల సాధనలో తోడ్పడే నిమిత్తం ఇండియాలో నాలుగు ప్రధాన నగరాలలో చూపించటానికి ఈ లఘు పరిశ్రమల ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసింది.

ఈ ప్రదర్శన "ఇండియా 1958" ప్రదర్శనంలో భాగంగా ఏర్పాటు చేయబడింది. తర్వాత ఈ సంవత్సరారంభంలో కలకత్తాలో ఏర్పాటు చేయబడిన ఈప్రదర్శనాన్ని సుమారు పాతిక లక్షల మంది ప్రజలు తిలకించారు.

కలకత్తాలో ఈ ప్రదర్శనం ప్రారంభోత్సవానికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ పంపిన అభినందన సందేశంలో ఇట్లా అన్నారు: "ఇందులో ప్రదర్శించిన ముఖ్య అంశాలు చిన్న గ్రామీణ పారిశ్రామిక సంస్థలకు కావలసిన యంత్రాలు, పరికరాలు. ఇటువంటి పారిశ్రామిక సంస్థలలో ఉద్భవించిన సృజనాత్మక ఆలోచనలు దేశ ఆర్థిక జీవితానికి బహుధా తోడ్పడగలవు. కాబట్టి ఈ చిన్న పారిశ్రామిక యంత్రాలు పటిష్టమైన ఆర్థిక వ్యవస్థకు విస్తృత ప్రాతిపదికగా తోడ్పడతాయి"

ఇదేగాక చిన్న పరిశ్రమలు ఈ ప్రదర్శనంలో పని చేస్తవి. అమెరికన్ లఘు పరిశ్రమలు పని చేసే పద్ధతులను దీని ద్వారా భారతీయ ప్రేక్షకులు ప్రత్యక్షంగా తిలకించగల అవకాశమేర్పడుతుంది. ఒకే ఒక దేశానికి ఉద్దేశింపబడిన అమెరికన్ వాణిజ్య ప్రదర్శనం ఇదొక్కటే.

"సమస్త ప్రజల సంక్షేమానికి" మహాత్మాగాంధీ సూత్రాలను అమెరికా ఎట్లా అనువర్తింపచేసి కొన్నదనేది ఈ ప్రదర్శనానికి ఇతి వృత్తం. ఆధునిక అమెరికన్ ఆర్థిక వ్యవస్థలో భారీ పరిశ్రమలు తమ ఉత్పత్తి కార్యక్రమాలలో వేలాది చిన్న పరిశ్రమల మీద ఆధారపడి ఉంటవి అనే సత్యాన్ని స్పష్టం విస్తరించటం జరుగుతూ ఉంటుంది. ఒక భారీ పరిశ్రమ 500,000 చిన్న పరిశ్రమల నుంచి యంత్రభాగాలు సమకూర్చుకుంటూ ఉంటుంది. ఈ చిన్న పరిశ్రమలు ఒక్కొక్క ధానిలో ముగ్గురి నుంచి ముప్పైమందివరకూ పనిచేస్తుంటారు.

కాబట్టి, భారత ఆర్థికాభివృద్ధానికి లఘు పరిశ్రమల అభివృద్ధి ప్రధానాంగమనే గాంధీజీ సూత్రం అమలుజరుపుతూ ఆ రంగంలో భారత దేశానికి తోడ్పడగల అనుభవాన్ని అమెరికా అందిస్తున్నది.

ఇటువంటి చిన్నచిన్న యంత్రాలు భారతీయులకు వ్యాపారావకాశాలు, పథకాలు ఎట్లా కల్పించగలవో ఈ ప్రదర్శనం చూపిస్తుంది. ఉదాహరణకు ఈ లఘు పరిశ్రమల ప్రదర్శనంలో ఏర్పాటు చేసిన స్టాలులో ఇండియా లో అనుసరణటానికి వీలైన వాటిలో లోహపు రేకులతో నిత్యావసర వస్తువుల తయారీకి ఆధునిక ఉత్పత్తి పద్ధతులు, సాధనాలు చూపే దొంతరలు. ఈ సాధనాలలో యాంత్రిక్ ప్రెస్సు, లైట్ రిఫ్లెక్టర్లు తయారు చేయవచ్చును. ఈ యంత్రం ఖరీదు 5,000 రూపాయలు మాత్రమే. వీటి సహాయంతో ఒక నిపుణుడైన పనివాడు ఈ వస్తువులకు మరియు మెరుగులు తీర్చడానికై వేనేళ్లు, వీటిని పాట్లాలు కట్టటానికి, అమ్ముటానికై తేనేమి ఎంతో మందికి పనులు కల్పించగలడు.

ఈ లోహపు రేకుల (షీట్ మెటల్) కొట్టుకొక యంత్ర పరికరాల షాపు, ఆటోమోటివ్ షాపు పారిశ్రామిక విభాగానికి ఉద్దేశిన డెస్కులో ప్రదర్శించబడుతుంది. ఇంకా రెండు రేడియో డెస్క్ దేశాలలో ఇతర వస్తువుల ప్రదర్శనం ఏర్పాటు చేశారు.

గ్రామాలలో నాగళ్లు, తదితర లోహపు వస్తువులు కాగుచేయటానికి పనికి వచ్చే పద్రంగళ్లు పనిముట్లు, చిన్న వెల్డింగ్ పరికరాలు, స్థానిక ఉత్పత్తులకు పనికి వచ్చే చిన్న చిన్న యంత్రాలు కూడా ఈ ప్రదర్శనంలో చూడవచ్చును.

ఇవి స్థానిక వడ్రంగి ఆదాయాన్ని పెంచగలవు. ఎద్దుబండిలో మోసుకు పోవటానికి వీలైనట్టివి ఈ చిన్నచిన్న యంత్రాలను స్థానికంగా ఉత్పత్తి చేసుకొన్నప్పుడు విదేశ మారక ద్రవ్యం పొదుపు అవుతుంది.

మరొక దేశాలో ఇండియా పారిశ్రామిక ఉత్పత్తి, అమ్మకం, ఆర్థిక సమస్యలను గురించి పరిచయం, నిర్దిష్టమైన అభిప్రాయాలు గల అమెరికన్ వాణిజ్య ప్రముఖులతో కూడిన వాణిజ్య రాయబార వర్గంవారు ఉంటారు. వీరు నిత్యమూ స్థానిక వ్యాపారస్తులతో ఖారీదీయ వస్తువులకు ఆమెరికాలో అమ్మకపు అవకాశాలు గురించీ, ఇండియాలో అమెరికన్ పెట్టుబడులు, ఉమ్మడి వ్యాపారావకాశాలు గురించి చర్చలు జరుపుతూ ఉంటారు.

అతుగుకు సభ్యులుగల ఈ అమెరికన్ వాణిజ్య ప్రతినిధివర్గానికి వ్యాపారాభివృద్ధి కార్యకలాపాలలో, మార్కెట్ వ్యవహారాలలో నిపుణుడైన ఎడ్విన్ సి. హిగ్బీ నాయకత్వం వహిస్తున్నారు. ఈయనక్లీవ్ లాండ్ (ఒహైయోరాష్ట్రం) లోని అమెరికా వాణిజ్య శాఖ ఫీల్డు ఆఫీసు మేనేజర్; తతిమ్మావారు బ్యాంకింగ్ మైక్షబర్డీ ఉక్కు, ఇంజనీరింగ్ చిల్లర వర్తకం వంటి వాటికి సంబంధించిన ప్రయివేటు పరిశ్రమలు, వాణిజ్య రంగాలలో ప్రముఖ హోదాలు గలవ్యక్తులు, పారిశ్రామిక వాణిజ్య సలహాదార్లు.

ఈ వాణిజ్య సమాచార కేంద్రంలో 1000 కి పైగా పుస్తకాలు, పత్రికలు గల ఒక రిఫరెన్సు గ్రంథాలయం ఏర్పాటు చేస్తారు. సలహాలకు వచ్చే వ్యాపారస్తులు ఈగ్రంథాలయాన్ని ఉపయోగించుకోవచ్చును. ఇంకా వివిధ సాంకేతిక విషయాల మీద ప్రతి రోజూ చలన చిత్రాలు చూపిస్తారు.

మూడవ దేశాలో వ్యవసాయ వస్తు ప్రదర్శనం ఏర్పాటు చేస్తారు. ఇందులో పాడి పరిశ్రమకు సంబంధించిన సాధనాలు, గోధుమ, సోయాబీన్లు పశు సెనింగు చూపిస్తారు. ఈ విభాగంలో ఒక పూర్తి పాలమిశ్రమ యంత్రం (పాల పొడి తయారు చేసేది), ఒక ఐస్‌క్రీం యంత్రం ఏర్పాటు చేస్తారు.

ధాన్యపు విభాగంలో 'బ్లర్' అనే కొత్త రకపు గోధుమ ఆహారం ప్రదర్శిస్తారు. ఇందులో డౌనట్ - మేకింగ్ మెషీన్ (ముద్దలు చేసే యంత్రం) తదితర గోధుమ పదార్థాలు ఉంటవి. ఈ విభాగంలో సోయా బీను పదార్థాలు, పశుపక్షి (పశుపక్ష్యాదిగిరి ఉండే సోయాబీను పదార్థం ముఖ్య వస్తువులు.

సూర్యరశ్మి వినియోగ రంగంలో ఇండియాకు క్రమాభివృద్ధిని గురించి సూర్యరశ్మి వినియోగ యంత్ర పరికరాలు పని చేయటాన్ని ఇందులో ప్రదర్శిస్తారు. వాణిజ్య, గృహ ప్రయోజనాలకు సూర్యరశ్మిని ఏ విధంగా వినియోగించు కోవటానికి వీలుంటుందో, అంటే సూర్యరశ్మి పొయ్యి మొదలు, సోలార్ బ్యాటరీలు, రేడియోలు దాకా అన్ని రకాల వస్తువులు ఇందులో ప్రదర్శిస్తారు.

(ఈ ప్రదర్శనం మద్రాసు ఐలెండ్ గ్రౌండ్సులో సెప్టెంబర్ 1 నుంచి ఒక నెల రోజులు పాటు ఉంటుంది.)

సంపాదకీయం

విద్యుద్దీపాలున్నా అంధకారం!

అయ్యా!

బెల్లంపల్లి పవర్ సప్లయ్‌ను పరంగల్ నగరానికి విద్యుచ్ఛక్తి ద్వారా ప్రారంభించిన నాటినుంచీ నగర పౌరులకు విద్యుద్దీపాల దర్శనం అట్టి లాంపులు, లాంతర్లు కొనడం కొండెక్కుతున్నారు.

పగటిపూట చేతిలోగాని ఉన్నట్టుండి లైట్లు ఆరిపోతాయి. బల్బులు పగిలిపోతాయి. రేడియో వాల్వులు ఎగిరిపోతాయి. నగరం చీకటిపడ్డప్పుడు ఎంత సేపు అంధకారంలో ఉంటుందో ఎవరికీ అంతు బట్టకుండా ఉన్నది. స్థానిక విద్యుత్ కేంద్రంలో అధికారులు కూడా కచ్చితమైన కారణం తెలియదనీ, బెల్లంపల్లిలోని ప్రధాన లోపం ఉందనీ అంటున్నారు. ఇందువల్ల జాతీయ పథకాలకోసం పోలీసుల వాడకం ప్రారంభించారు జనం.

వరంగల్. ఒక పౌరుడు.

బొంబాయి, మైసూరు సరిహద్దు వివాదం

లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

బొంబాయి, మైసూరు సరిహద్దు వివాదంపై పశ్చిమ మండల సమితి ఈ సారి సమావేశమైనప్పుడు చర్చ జరుగుతుందా అని లోక్‌సభలో నేడు ఎన్నిసార్లు ప్రశ్నించినప్పటికీ నిర్దుష్టమైన సమాధానమేదీ రాలేదు.

పశ్చిమ మండల సమితి గత సమావేశంలో ఈ విషయంపై చర్చ జరిగినదని దేశవ్యవహారాల శాఖలోని మంత్రి శ్రీ బి.ఎన్. దాతార్ అన్నారు. చర్చ వాయిదా వేయాలని నిర్ణయించబడిందనీ ఆయన అన్నారు. ఉభయ రాష్ట్రాల ముఖ్య మంత్రులు కోరినట్టయితే ఆ విషయాన్ని చర్చనీయాంశాలలో చేర్చుటం జరుగుతుందని ఆయన అన్నారు.

వ్యవసాయ విజ్ఞాన విశేషాలు

వడగళ్ళ వాన నుంచి పంటల రక్షణ

వడగళ్ళ వానవల్ల పంటలు నాశనం కాకుండా సోవియట్ శాస్త్రజ్ఞులు ఒక పద్ధతి కనుగొన్నారు. జార్జియన్ రిపబ్లిక్‌లో పెద్ద పెద్ద ద్రాక్ష తోటలు గల కఖెతియాలో యీ పద్ధతి ప్రయోగించబడింది. ఇంతకు మునుపు విమానాలల్లోనూ వివిధ రక్షాల ద్రవ్యాలనీ రసాయనిక పదార్థాలను జల్లి మేఘాలను చెదరగొట్టడమూ, లేదా వాటిని పర్వతాలకు అడ్డుగా తరిమి అక్కడ అవి వర్షించేటట్టు చేయడం జరిగేది. ఇప్పుడీపని రాకెట్ల సాయంతో మేఘాలపై సిల్వర్ అయొడైడను జల్లడం ద్వారా చేస్తున్నారు. ఈ రాకెట్లు విదేశాలలో గలయిటువంటి రాకెట్ల కంటే ఎంతో ఉత్తమమైనవని నిర్ధారణ అయింది.

* * *

మేలు జాతి పొగాకు

కెర్టీఫ్ రిపబ్లిక్ వృక్ష శాస్త్రజ్ఞులు ఒక కొత్తరకం మేలు జాతి పొగాకును పండించారు. ఇది హెక్టారుకు (సుమారు 3 1/2 ఎకరాలు) 32 సెంట్నర్ల (ఒక సెంట్నర్ 112 పౌన్లు) పొగాకు పండుతుంది. ఇది ముఖ్యంగా, నీటి వనరులతో వ్యవసాయం జరిగే ప్రాంతాలకు బాగా అనువైనదనీ, మేలుజాతి పొగాకును అత్యధికంగా పండిస్తుందనీ ప్రవీణుల అభిప్రాయం.

ఈ రిపబ్లిక్‌లో చాల ప్రాంతాలలో యీ రకం పొగాకు పండించడానికి నిశ్చయించారు.

* * *

ద్రవరూపంలో నత్రజని ఎరువులు

సోవియట్ దేశం రాబోవు ఏడేళ్ళలో ఖనిజ ఎరువుల వుత్పత్తినికి రెట్టింపు ఎక్కువచేసి, 1965 నాటికి 3 కోట్ల 50 లక్షల టన్నులు వుత్పత్తి చేస్తుంది. ముఖ్యంగా ద్రవరూపంలో నత్రజని ఎరువుల ఉత్పత్తి ఎక్కువవుతుంది.

ఈ రకం ఎరువులు ఎమోనియా కలిసిన ద్రవాలు. ఇవి మామూలు నత్రజని ఎరువులంటె మేలైనవి. నత్రజని ఎరువులను తయారుచేయడం కష్టం. కాని ఎమ్మోనియాసులువుగా లభిస్తుంది. కాని వాయురూపంలో వున్నందువల్ల అది యింతవరకు వుపయోగించబడలేదు.

సోవియట్ దేశంలో, ఎమోనియా గ్యాస్‌ను నీళ్ళలోనూ, మరికొన్ని ద్రవాలలోనూ కరిగించే పద్ధతిని కనుగొన్నారు. దీనిని ఘన నత్రజని ఎరువులకంటె 40 నుండి 50 శాతం చవగ్గా ఉత్పత్తి చేయవచ్చును. ఉత్పత్తి చేసేందుకు పట్టేకాలం కూడా చాలా తగ్గుతుంది. ఈ ద్రవ ఎరువులు వ్యవసాయంలో రానురాను ఎక్కువగా ఉపయోగించబడుతున్నాయి. గత యేడాది 2 లక్షల హెక్టర్ల ప్రాంతంలో, వివిధ పంటలకు దీనిని వేయగా ఫలితాలు అద్భుతంగా ఉన్నాయి. దీని ఒక హెక్టర్ పత్తి, లేక ధాన్యపు పొలాలకు 100కిలో గ్రాములు వేస్తే పంట 25 శాతం ఎక్కువైంది. ధాన్యపు పంటలకు, ముఖ్యంగా గోధుమపంటలకు యిది బాగా పనిచేస్తుంది. గోధుమ పంట హెక్టారుకు 5 మండి 8 సెంట్నర్ల చొప్పున పెరిగింది.

సప్తవర్షదశాంశానికి 50 లక్షల హెక్టర్ల ప్రాంతంలో యీ ఎరువు వేయబడుతుంది. ఇందువల్ల సోవియట్ దేశంలో పంటలు బాగా ఎక్కువ కావాడానికి వీలున్నది.

ఆ రోజు పని పూర్తయింది. పాటుకోసం పట్టుకున్న చేపలబుట్టను యింటికి తెచ్చి, ఫుట్లూస్ తెస్తేవాడు తన వలకు నడి ఎక్కుడు విప్పుతూ కూర్చున్నాడు. తనకున్న సాధన సంపత్తి అతడొక్కడే మరి!

మలేషియా నడిబొడ్డున ఫుట్లూస్ సరిస్సు తీరాన ఫుట్లూస్ అన్న గ్రామం వుంది. అక్కడి ప్రజలకు యీ సరస్సే ఆహారాలా జీవనాధారం. తెప్ప నారి కోసం కొద్ది మంది ప్రతిమే ఒక సహకార సంఘాన్ని కూడా యేర్పాటు చేశారు. అది వారికన్నో సౌకర్యాలు కల్పించడమే గాకుండా అమ్మకాలపై లాభాలు మరింత న్యాయ సమ్మతంగా పంపిణీ అవడానికి తోడ్పడుతోంది.

భారత హైకమిషన్ ఆవరణలో లాఠీ ప్రయోగం

విచారణకు సిలోన్ ప్రధాని ఉత్తర్వు

కొలంబో, ఆగస్టు 12

గత సోమవారం నాడు భారత హైకమిషన్ కార్యాలయావరణలో మళయాలీ ప్రదర్శకులపై సిలోన్ పోలీసులు జరిపిన లాఠీచార్జిపై విచారణ జరిపించటానికి ప్రధాని శ్రీ సాలమన్ బండార్ నాయకే ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ విషయంపై సమగ్రమైన విచారణ జరిపించి, త్వరలోనే సవివరంగా ఒక ప్రకటన చేస్తామని ఆయన అన్నారు.

కేరళ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసినందుకు కేంద్రం వైఖరిపట్ల నిరసనగానిలో సిలోన్‌లోని కేరళ ప్రజలు కొంతమంది గత సోమవారంనాడు భారత హైకమిషన్ కార్యాలయావరణంలోకి చొరబడి ప్రదర్శనలు జరపారు. భారత హైకమిషనర్ కోరికపై పోలీసులు రాయబార కార్యాలయంలో ప్రవేశించారని కొలుత చెప్పటం జరిగినది. కాని తమ అనుమతి కోరటం కూడా జరగలేదని తర్వాత హైకమిషనర్ ప్ర

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం

తృతీయ ప్రణాళికలో చేర్చాలని కెంద్రానికి సిఫార్సు

హైదరాబాద్, ఆగస్టు 13

శ్రీశైలం పవర్ ప్రాజెక్టును తృతీయ ప్రణాళికలో చేర్చాలని భారత ప్రభుత్వాన్ని కోరటానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినదని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడు అసెంబ్లీలో చెప్పారు.

ప్రాజెక్టు సమగ్ర పరిశీలనలు పూర్తి అయ్యాయని. ఈ ప్రాజెక్టు ప్రథమ దశ నిర్మాణం పూర్తయినప్పుడు 4,30,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుందని, రెండవ దశ నిర్మాణం కూడా పూర్తయిన తర్వాత మరో 1,10,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుందని ఆయన అన్నారు.

పరిశ్రమల జాతీయకరణ

రాష్ట్రంలో జాతీయం చేయదగిన పరిశ్రమలు ఉన్నాయేమో నిర్ణయించి ప్రభుత్వానికి సిఫార్సు చేయటానికి కమిటీని నియమిస్తారా అని శ్రీ కాశిరెడ్డి (కమ్యూ) అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి లేదని సమాధానమిచ్చారు.

నిజామాబాద్‌కు పాలిటెక్నిక్

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ (కాం) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యామంత్రి శ్రీ ఎస్. వి. సి. పట్టాభిరామారావు కొత్తగా స్థాపించనున్న 12 పాలిటెక్నిక్‌లలో నుంచి ఒకదానిని మన రాష్ట్రంలో స్థాపించటానికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి అంగీకరించినదని అన్నారు. ఆ పాలిటెక్నిక్ నిజామాబాద్‌లో స్థాపించ బడుతుందన్నారు.

తృతీయ ప్రణాళికాంతం నాటికి రాష్ట్రంలోని సెకండరీ పాఠశాలలను అన్నింటినీ బహుళార్థ సాధక ఉన్నత పాఠశాలలుగా మార్చటానికి ప్రభుత్వం తలపెట్టిందా అని శ్రీ వి. విశ్వేశ్వరయ్య (కమ్యూ) అడిగిన ప్రశ్నకు విద్యా మంత్రి అవునని సమాధానమిచ్చారు. ప్రణాళికా బడ్జెట్‌లో అందుబాటులో ఉన్న నిధులను బట్టి దశలవారీగా యేటేటా ఈ పథకం అమలుపరచ బడుతున్నదని ఆయన అన్నారు.

Dr. S. M. Luqman,

డా. ఎస్. ఎమ్. లుఖ్మాన్

శాస్త్రనమ్మతమైన, కచ్చితమైన కంటి చికిత్సకు, ఇతర కంటి అవసరాలకు ఆంధ్రప్రదేశ్‌లో సుప్రసిద్ధులు.

జనతా ఆప్టీషియన్స్

ప్రొప్రయిటర్: ఎస్ ఎమ్. లుఖ్మాన్, నిజాంపాషా రోడ్, పోస్ట్ నెం: 5141 వారితో సంప్రదించండి.

ప్రభుత్వ పాలిక్లినిక్‌లో హోమోపతి విభాగం

హైదరాబాద్, ఆగస్టు 13

జాంబాగ్‌లోని ప్రభుత్వ పాలిక్లినిక్‌లో హోమోపతి విభాగం ప్రారంభించటానికి ఏర్పాట్లు చేయబడినవి. ఈ విభాగం ఆగస్టు 15 నుంచి ప్రారంభమౌతుంది.

7 వ సంయుక్త వారం!

బసంత్ పిక్చర్స్ వారి

వీర ఘటోత్కచ

(తెలుగు)

(డ్యాన్సులు గేవాకలర్‌లో)

దర్శకత్వం బాబూభాయ్ కె. మిస్త్రీ — సంగీతం చిత్రగుప్త

సాగర్ - హైదరాబాద్

ఆటల సమయాలు: 2-45, 6-15, 9-30

నేటినుంచి: సెలెక్ట్ - బాలారం

(Nima) — చిత్ర రిలీజ్ —

మీ గృహాలకుగాని, ఆఫీసులకుగాని బహుశ్రేష్ఠమైన

ఉక్కు ఫర్నిచరు

ఆల్విన్

కొత్త కొత్త డిజైన్లలో మీకు నచ్చిన టేబుల్స్, కుర్చీలు మొదలైనవి సరసమైన ధరలకు దొరుకును

పూర్తి వివరాలకు:

హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ లిమిటెడ్

సనత్‌నగర్, హైదరాబాద్-16

కల్లేటి గ్రామంలో విచిత్ర వ్యాధి వల్ల 20 మంది మరణం

హైదరాబాద్, ఆగస్టు 12

శ్రీకాకుళం జిల్లాలోని కల్లేటి గ్రామంలో ఇటీవల ఆకలి చల్లార్చు కొనటానికి మామిడి టెంకలపొడి తిని 28 మంది మరణించారన్న వార్తను నేడు ఇక్కడ అధికారికంగా ఖండించారు.

గత ఆదివారం జరిగిన అసెంబ్లీలో ఈ విషయమై ఒక వాయిదా తీర్మానాన్ని ఫ్లోర్ ప్రోసీడింగ్స్ లో విషయం పాఠకులకు విదితమే.

ప్రభుత్వం పై 28 మంది మరణాలను గూర్చి విచారణ జరిపినది. ఇందులో 20 మంది ఏదో విచిత్రమైన వ్యాధివల్ల, మిగతా ముగ్గురు ఇతర కారణాలవల్ల మరణించినట్లు తెలిసినది. 28 మంది మరణాలు జూలై 3 వ తేదీ నుంచి 28 వ తేదీలోగానే సంభవించాయి.

కొద్దిగా రక్తాన్ని కక్కడం, స్పృహ తప్పి పోవటం, గొంతు నొప్పి పుట్టి వాయడం "విచిత్ర వ్యాధి" లక్షణాలైనట్లు ఆరోగ్య శాఖ అధికారుల వల్ల తెలుస్తున్నది. "విచిత్ర వ్యాధి" 20 మంది ఒకే రోజున మరణించారు. 20 మంది ఎనిమిది కుటుంబాలకు చెందినవారు. ఈ ప్రాంతంలో ఎండిన టెంకలను ప్రధాన ఆహార పదార్థంగా ఉపయోగిస్తారు. టెంకలు తిన్నందువల్ల మరణాలు సంభవించ లేదని అధికారులు అన్నారు. ఒకే కోటునుంచి పై ఏనిమిది కుటుంబాలు టెంకలు తెచ్చుకొని ఉండటం కూడా సంభవం కాదు.

శ్రీకాకుళం జిల్లా వైద్య శాఖాధికారి, విశాఖపట్టణం అసిస్టెంట్ పబ్లిక్ డైరెక్టర్ గ్రామాన్ని సందర్శించి పబ్లిక్ హెల్త్ డైరెక్టర్‌కు నివేదికను పంపారు. మెదడు వాపుకు సంబంధించిన విషవ్యాధి వల్ల 20 మంది మరణించారని విశాఖపట్టణం రీజినల్ అసిస్టెంట్ డైరెక్టర్ అభిప్రాయ పడుతున్నారు.

జూలై 28 తర్వాత ఇట్టి మరణాలు తిరిగి సంభవించ లేదు.

ఆందోలు తాలూకాలో శిస్తు బకాయిల వసూళ్లు

ఆరోపణకు మంత్రి ఖండన

హైదరాబాద్, ఆగస్టు 13

మెదక్ జిల్లా ఆందోలు తాలూకాలో గత 30 సంవత్సరాల నుంచి పేరుకొని పోయిఉన్న శిస్తు బకాయిలను ఆ తాలూకా తాసిల్దార్ బలవంతంగా వసూలు చేస్తున్నారనటం అబద్ధమని నేడు అసెంబ్లీలో శ్రీ పేసవ మానయ్య వేసిన ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ రెవెన్యూ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి నేడు అన్నారు. అందుచేత వంటల కాలంవరకు వసూళ్లను ఆపివేయాలనే ప్రశ్నే ఉద్భవించదని ఆయన అన్నారు.

జనగామ ఉన్ని నేత సహకార సంఘం

జనగాము, ఆగస్టు 13

జనగాము తాలూకా ఉన్ని నేత సహకార సంఘానికి జూలై 27 వ తేదీన శాసన సభ్యులు శ్రీ గోలా రాములింగం ప్రారంభోత్సవం చేసారు. సభకు పట్టణ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ మోటె మల్లయ్య అధ్యక్షత వహించారు.

1959-60 సంవత్సరానికి గాను ఈ దిగువ కార్యవర్గం ఎన్నుకోబడినది.

శ్రీ మోటె మల్లయ్య (అధ్యక్షులు)
శ్రీ కర్రె రామస్వామి (ఉపాధ్యక్షులు)
శ్రీ కేమిడి వీరయ్య (కార్యదర్శి)
శ్రీ మంగ చంద్రయ్య (కోశాధిపతి)
శ్రీ కర్రె ఆగమల్లయ్య, శ్రీ దేవుమారి సోమయ్య, శ్రీ మోటె యాదయ్య, శ్రీ కర్రె నర్సయ్య, శ్రీ నాగులపల్లి సాయిలు, బాద్దు వీరయ్య, మోటె నర్సయ్య సభ్యులు.

పంచాయతీ సభ్యుల శిక్షణ శిబిరం

నార్కట్‌పల్లి ఆగస్టు, 13

నల్లగొండ తాలూకా నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆగస్టు 6, 7 తేదీలలో గ్రామ పంచాయతీ అధ్యక్షుల, సభ్యుల శిక్షణ శిబిరం ఏర్పాటు చేయబడింది. పరివార గ్రామ పంచాయతీలకు చెందిన 20 మంది సర్పంచులు, సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నల్లగొండ డివిజనల్ పంచాయతీ ఆఫీసర్, నల్లగొండ పంచాయతీ ఇన్‌స్పెక్టర్ పంచాయతీ వ్యవహారాల గురించి ప్రసంగాలు చేసారు.

బ్రస్సెల్స్, ఆగస్టు 12

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ రష్యా పర్యటించవలసినది, ప్రధాని క్రుశ్చేవ్ అమెరికా పర్యటించటానికి ఏర్పాట్లు జరిగినందున బ్రిటన్ నేడు హర్షం ప్రకటించినది.

ప్రభుత్వోద్యోగులపై ఆరోపణల విచారణ

ట్రిబ్యునల్ ఏర్పాటుకు బిల్లు ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 12

ప్రభుత్వోద్యోగులపై ఆరోపణలను విచారించి క్రమశిక్షణ చర్యలు గైకొనే నిమిత్తం ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయటానికి గాను గత 6 వ తేదీ సాధారణ గెజెట్‌లో ఒక బిల్లును ప్రకటించారు.

బిల్లు చట్ట రూపం ధరించిన తర్వాత ఆంధ్ర, తెలంగాణా ప్రాంతంలో ఇదివరకు నుంచి అమలులో ఉన్న హైదరాబాద్ చట్టం, ఆంధ్ర నిబంధనలు రద్దవుతాయి.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం లోని 115 వ సెక్షన్‌ను దృష్టిలో పెట్టుకొని బిల్లును రూపొందించినట్లు వివరణలో వ్రాసారు. ఆంధ్ర ప్రదేశ్ అంటరాని తనం నిర్మూలన చేస్తున్నపుడు తెలంగాణాకు కొన్ని రక్షణలు లభించేటట్టు పై సెక్షన్ నిర్దేశిస్తుంది.

క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునల్ (ఆంధ్ర) చట్టంలోని అంశాలను కొత్త బిల్లులో చేర్చారు.

సాక్ష్యులను పిలిపించి విచారించటానికి, అవసరమైన కాగితాలను తెప్పించటానికి బిల్లు ప్రకారం ట్రిబ్యునల్‌కు అధికారం లభిస్తుంది.

జిల్లా జడ్జి హోదా గల ఒకరు, లేక అంతకు మించిన న్యాయ శాఖాధికారులు ట్రిబ్యునల్ న్యాయమూర్తులుగా పని చేస్తారు. ట్రిబ్యునల్ ఎంతకాలం ఉండేది ప్రభుత్వ నిర్ణయిస్తుంది.

రాష్ట్రపతి ప్రసాద్ కార్యక్రమాల బహిష్కరణ

స్థానిక కమ్యూనిస్టుల నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 13

కేరళలో రాష్ట్రపతి పరిపాలనకు ఆక్షేపణగా రాష్ట్రపతి ఇక్కడకు వచ్చినప్పుడు ఆయన కార్యక్రమాలన్నింటిని బహిష్కరించాలని ఇక్కడ కమ్యూనిస్టు పార్టీ నిశ్చయించినది.

రాష్ట్ర అసెంబ్లీలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు నేడు విషయాన్ని ప్రకటించారు:

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రేపే ఇక్కడకు వస్తారు. ఆయన రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారు.

శ్రీ సుందరయ్య ఇలా ప్రకటించారు:

"ప్రతియేడూ దక్షిణాదిన కొన్ని వారాలు గడిపే సాంప్రదాయానుసారం రాష్ట్రపతి హైదరాబాద్ వస్తున్నారు. ప్రతి సంవత్సరం ఆయన రాక సందర్భంగా ఏర్పాటయ్యే కార్యక్రమాల్లో మా పార్టీ పాల్గొంటున్నది. అయితే ఈ సంవత్సరం, కేరళలో ప్రజాస్వామికంగా ఎన్నికైన మంత్రి వర్గాన్ని అధికార భ్రష్టులు రద్దుచేసి ఆయన ఇక్కడకు వస్తున్నారు. ఆంధ్రదేశ, అల్లకల్లోలమైన తర్వాత కాంగ్రెస్ ప్రోత్సాహంవల్ల ఆందోళన జరిగిన తర్వాత ఆయన జోక్యం చేసుకొన్నారు. అందువల్ల కేరళలో రాష్ట్రపతి చర్యపట్ల ఆక్షేపణగా ఆయన ఇక్కడకు వచ్చే సందర్భంలో ఏర్పాటు చేసే కార్యక్రమాలన్నింటిని బహిష్కరించాలని మా పార్టీ నిశ్చయించినది.

ఎక్స్‌ప్రెస్ పత్రికల మూసివేత

న్యాయ సమ్మతమే

మద్రాసు హైకోర్టు తీర్పు

మద్రాసు, ఆగస్టు 12

ఇండియన్ ఎక్స్‌ప్రెస్, తత్సంబంధిత ఎక్స్‌ప్రెస్ గ్రూపు పత్రికల మూసివేత యాజమాన్య వర్గం ప్రాథమిక స్వాతంత్ర్యాలకు లోబడే ఉన్నదని మద్రాసు హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ పి. వి. బాలకృష్ణ అయ్యర్ నేడు తీర్పు నిచ్చారు.

మోసుల్ తిరుగుబాటు

నిందితులకు కఠిన శిక్షలు విధించాలని డిమాండ్

బాగ్దాద్, ఆగస్టు 12

మోసుల్ తిరుగుబాటుతో సంబంధం కల్గి ఉన్నారనే నేరానికి 8 మంది అధికారులకు, ఒక పౌరునికి మరణ దండన విధించాలని మిలిటరీ ప్రాసిక్యూటర్ నేడు కోర్టును కోరారు.

ఇరాక్‌ను ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో చేర్చటానికి గాను ఆ తిరుగుబాటు జరిగిందని ఆరోపింప బడింది.

నిందితులంతా తాము నిర్దోషులమని అన్నారు.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు:

ఆంగ్ల భాషా బోధన

ప్రమాణాల పెంపుదలకు చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 12

ఇప్పుడు భారత రెవెన్యూ సర్వీసులో రెండు శాఖలుగా ఉన్న మొదటి తరగతి సర్వీసులను, అంటే భారత కస్టమ్స్ సర్వీసు, కేంద్ర ఎక్సైజ్ సర్వీసులను ఒకే మొదటి సర్వీసుగా కలిపి వేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించడమైనదని కేంద్ర ఆదాయ, పౌర వ్యయశాఖా మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిని ఈ నెల 10 వ తేదీన లోక్‌సభలో శ్రీ త్రిదిబ్ కుమార్ చౌదరి, శ్రీ ఎస్. ఆర్. మునిస్వామి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడమే యీ ఏకీకరణ ఉద్దేశమన్నారు మంత్రి. కస్టమ్స్ శాఖనూ, కేంద్ర ఎక్సైజ్ శాఖనూ ఒకటిగా కలిపి వేయాలన్న ప్రతిపాదన ప్రస్తుతమేమీ లేదని కూడా శ్రీ గోపాల రెడ్డి అన్నారు.

ఈ రెండు మొదటి తరగతి సర్వీసులలోనూ జీతాల స్కేళ్లు సమానమే. ఈ రెండు శాఖలనూ కలిసిన తరువాత అమలులో ఉన్న అన్ని నియమాలనూ, పద్ధతులనూ దృష్టిలో పెట్టుకుని ఆఫీసర్లలో ఎవరికంటే, ఎవరు సీనియరూ, ఉద్యోగులను ఎలా చేర్చుకోవాలి ఈ మొదలయిన విషయాలను నిర్ణయిస్తారు. ఈ సందర్భంలో ఆయా సంఘాల అభిప్రాయాలను తెలుసుకోవాలని కూడా ప్రభుత్వం ఉద్దేశమన్నారు కేంద్ర మంత్రి.

భారతీయ భాషల అభివృద్ధి

హిందీ, సంస్కృత భాషలు మినహాగా ఆధునిక భారతీయ భాషల అభివృద్ధికి ఆర్థిక సహాయం ఎంత కావలసిందీ తెలుపుతూ ప్రతిపాదనలను పంపవలసిందిగా భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కోరారని కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల ఉప మంత్రి డాక్టర్ యం. యం. దాస్ లోక్ సభలో శ్రీయుతులు త్రిదిబ్ కుమార్ చౌదరి, సుబోధ్ హాన్‌డా, యన్. సి. సమంతా, బాజ్‌పాయీ, రఘునాథ్ సింగ్, రామకృష్ణన్ గుప్తా, పాండ్రిగాహా, పహాడియా ప్రభృతుల ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలియజేశారు.

ఆంగ్ల భాష బోధన

విశ్వవిద్యాలయాలకు సంబంధించిన వివిధ దశలలో ఆంగ్ల భాషా బోధన ప్రమాణాలను పెంపొందించడానికి భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ కేంద్ర విద్యా మంత్రి, డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి లోక్‌సభలో ఒక ప్రకటన చేశారు. శ్రీ విభూతి మిశ్రా అడిగిన ప్రశ్నకు సమాధానంగా విద్యా మంత్రి పై ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యీ క్రింది విషయాలున్నాయి. ప్రాథమిక విద్యా దశలో మాతృభాషే బోధనా భాషగా ఉన్నది. సెకండరీ విద్యా దశలో ఆంగ్ల బోధనకు మేలుకోరే విధానాలను, పద్ధతుల అభివృద్ధిని గురించి పరిశీలనలు జరపడానికీ, పాఠ్య గ్రంథాలను తయారు చేయడానికీ, అధ్యాపకులకు శిక్షణ యివ్వడానికీ కేంద్ర ఆంగ్ల భాషా సంస్థ అన్న పేరుగల ఒక సంస్థను హైదరాబాద్‌లో 1958 నవంబరులో నెలకొల్పారు. విశ్వవిద్యాలయ దశలో బోధనా భాషను గురించి పరిశీలనలు జరిపి, ఆ దశలో ఆంగ్ల భాషలో తగినంత ప్రావీణ్యం సంపాదించడానికి, చర్యలను మూలించడానికి విశ్వ విద్యాలయాల గ్రాంట్ల సంఘం 1955లో పండిత్ హృదయ్ నాథ్ కుంజ్రూ అధ్యక్షుడుగా ఒక సంఘాన్ని నెలకొల్పింది. ఆ సంఘం 1957 నవంబర్ చివరలో తమ నివేదికను ఆమోదించింది. కుంజ్రూ కమిటీ నివేదికనూ, ఆంగ్ల భాషా బోధనకు సంబంధించిన సమస్యలనూ పరిశీలించిన సమావేశం నివేదికనూ, విశ్వవిద్యాలయాలకూ, రాష్ట్ర ప్రభుత్వాలకూ అందజేయబడినవి.

ఎగుమతులు- దిగుమతుల వ్యాంకు యిచ్చే ఋణ సహాయం ఆమోదం పొందిన పథకాల కాలూకు భారీ ప్రాజెక్టులకు మాత్రమే లభిస్తుంది. ఆ ఋణ సహాయం ఏ విధంగా వినియోగ మౌతున్నదో పర్యవేక్షణ చేయడానికి ప్రైవేటు సంస్థలూ, ప్రభుత్వ రంగంలోని ప్రాజెక్టులూ కుదుర్చుకొన్న కంట్రాక్టుల తీరును బట్టి నిర్ణయించటం జరుగుతుంది.

అమెరికాలో కొన్ని యంత్రాలు, యంత్ర పరికరాల ఖరీదు యితర ఖర్చుల కంటే ఎక్కువగా వున్నందున, అమెరికా ఎగుమతి దిగుమతుల వ్యాంకు యిచ్చే ఋణ సహాయాన్ని సత్వరం వినియోగించు కోడానికి కొంత ప్రతిబంధకంగా ఉన్నది. అమెరికాలో కొన్ని భారీ యంత్రాల ధరలు మన శక్తికి మించి వున్నందున, భారత దేశానికి అత్యావసరమైన కొన్ని రకాల వస్తువులను, అంతర్జాతీయ స్థాయికి మించని ఖరీదులు చెల్లించ నవసరం లేని వాటిని మాత్రం కొనటానికి, ఆఋణాన్ని వినియోగించడానికి కాయశక్తులా కృషి చేస్తున్నాము.

పై సమాచారాన్ని కేంద్ర ఆర్థిక ఉపమంత్రి, శ్రీ బి. ఆర్. భగత్ లోక్‌సభలో శ్రీయుతులు పాండ్రిగాహా, విశ్వనాథ రెడ్డి ప్రభృతుల ప్రశ్నకు సమాధానమిస్తూ సమాధానంలో తెలియజేశారు.

మర మగ్గాలు

భారత దేశంలోని ఆధునిక మిల్లులలో 1959 నుంచి 1959 జూన్ వరకూ 709 మర మగ్గాలను తొలగించ వలసి వచ్చినదనీ, మామూలు మగ్గాలకు బదులుగా ఇప్పటివరకూ 1262 మర మగ్గాలను తొలగించడం జరిగిందనీ, కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో రాజ్యసభలో శ్రీ దేవకీనందన్ నారాయణ్ ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియజేశారు. మర మగ్గాల ద్వారా ఉత్పత్తి అయిన వస్త్రాలన్నీ విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నవా అన్న మరొక ప్రశ్నకు "లేదు" వాణిజ్య మంత్రి సమాధానం చెప్పారు.

అమరనాథ్ యాత్రికులకు కాఫీ సరఫరా

శ్రీనగర్, ఆగస్టు 12

హిమాలయా శ్రేణిలో 12 వేల అడుగుల ఎత్తు ప్రదేశంలో ఉన్న అమరనాథ్ గుహలను సందర్శించటానికి వెళ్ళనున్న 10 వేల మంది యాత్రికులకు దారి పొడుగునా అనేక విడుదులలో కాఫీ సరఫరా చేసే ఏర్పాట్లు జరిగాయి.

కాఫీ బోర్డు వారు ఈ ఏర్పాట్లు చేశారు. ఇందుకుగాను వారొక సంచార కాఫీ హౌస్‌ను ఏర్పాటు చేశారు.

వాషింగ్టన్, ఆగస్టు 12

లావోస్‌లో ఉద్రిక్తత పెరగటానికి, వైనా శత్రుతకు ప్రమాదం ఏర్పడటానికీ అమెరికాదే బాధ్యతని వైనీస్ ప్రభుత్వం చేసిన ఆరోపణను అమెరికా నేడు త్రోసి వేసినది.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

గురువారం 13-8-1959

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్ ఆం. ప్ర.

సన్న బియ్యము	71-8-0	78-0-0
దొడ్డు బియ్యము	65-0-0	66-8-0
అర్కులు ..	66-0-0	69-0-0
19 నెం. బి.	65-0-0	68-0-0
గొల్లాల బియ్యము	61-0-0	62-0-0
వెల్లి జొన్నలు	45-0-0	46-0-0
చట్టి ..	38-0-0	39-0-0
పసుపు	86-0-0	91-0-0
కందులు	62-8-0	65-0-0
పెసలు	55-0-0	60-0-0
శనగలు	43-0-0	44-0-0
బెల్లము	61-0-0	71-0-0
మిర్చి	250-0-0	280-0-0
ఉలవపండు	130-0-0	150-0-0
ఉల్లిగడ్డ	17-8-0	19-12-0
నోరుములు	76-0-0	86-0-0
కుసుమలు	55-0-0	58-0-0
సున్నలు	95-0-0	108-0-0
ఇలాచిపలుకు చి.	61-0-0	62-0-0
ఇలాచిపలుకు పె.	95-8-0	96-0-0
ఆముదాలు	63-12-0	64-0-0
పత్తిగింజలు	35-4-0	43-9-0
నూనె	17-6-0	17-8-0
కందిపప్పు పె.	88-0-0	93-0-0
కందిపప్పు చి.	78-0-0	82-0-0
మినప పప్పు	78-0-0	75-0-0
పెసర పప్పు	78-0-0	84-0-0
శనగ పప్పు	51-0-0	56-0-0
పరిశనగ పప్పు	76-0-0	78-0-0
లంకపప్పు	59-0-0	64-0-0
ధనియాలు	135-4-0	135-0-0

దెబ్బడ భూమయ్య నారాయణ

ఫోన్: నెం: 5260

తెలాసు బంగారం		121-50
కిసాన్ హార్స్ బి.		121-25
వెండి తు.	100	201-50
వెండి తు.	1 కే	2-03
నవరసు		79-50

ప్రపంచ నిర్వాసుల నిధికి అమెరికా విరాళం

వాషింగ్టన్, ఆగస్టు 13

ప్రపంచ నిర్వాసుల సంవత్సరానికి తన విరాళంలో తొలిభాగంగా 3,00,000 డాలర్లను అమెరికా కేటాయించినట్లు అమెరికా విదేశంగ శాఖ ప్రకటించినది. నిర్వాసులసహాయార్థం అమెరికా సాధారణంగా చెల్లించే 4 కోట్ల డాలర్లకు మించిన మొత్తానికి అదనంగా ఈ కేటాయింపు జరిగింది.

పశువుల కోసం మడత గదులు

నాటర్ డామ్ (ఇండియానా), ఆగస్టు 11

నాటర్ డామ్ విశ్వ విద్యాలయంలో ప్రయోగాల నిమిత్తం ఉంచబడిన పశువులను, కీటకాదుల బాధ నుంచి తప్పించి వేశారు. క్రిమి ఘ్నులు ఉపయోగించి పరిశుభ్రంగా ఉంచబడిన ప్లాస్టిక్ గదిలో ఆ పశువులను కట్టి వేస్తారు. అవసరం లేనప్పుడు ఆ గదిని ముడిచి వేసి దాయడానికి వీలవుతుంది. పడకట్టబడిన గాలి ఆ గదిలోని వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుతుంది. ఆ జన్మాంతం ఏ కీటకాదుల బాధ నొందక జీవించే పశువులు సూట్రిపన్, కాన్సర్ ప్రయోగాలకు అమూల్యమైనవని పరిశోధకులు తెలియజేశారు.

బొంబాయి, ఆగస్టు 12

ప్రస్తుతం నార్వేలో ఉన్న మహారావు సాహెబ్ ఆఫ్ కచ్, కచ్ వరదబాధితుల సహాయార్థం 7 వేల రూపాయలు విరాళమిచ్చారు.

పండిత్ డి. గోపాలాచార్యులవారి

అరుణ

స్టీల్ టంగ్

అత్యుత్కృష్టమంచు (ఇండియన్) ఎయిర్ మర్చెంట్స్

పంజాబులో ప్రసిద్ధిగాంచిన ప్రణయ గాథ....

చౌదరీ బ్రదర్స్ వారి

సోహనీ మహీవాల్

నిమ్మో, భారత్‌భూషణ్, కుమార్, అచలాసచ్‌దేవ్, షీలారమణి, ముక్రీ, సుందర్, ఓంప్రకాశ్

దర్శకత్వం: రాజాసదాశివ్ — సంగీతం: నౌషాద్

అశోక్ పిక్చర్స్ హైదరాబాద్ — మనోహర్ సికిందరాబాద్

(Trupix)

— జ్యోతి రిలీజ్ —

6 వ సంయుక్త వారం!

మన పురాణాలలోని ఈ మహోజ్వల ఘట్టాన్ని మీరు సకుటుంబ సమేతంగా చూచి తీరాలి

ప్రభాత్ వారి

గాంధారి గర్వభంగం

నిర్మాత యర్రా అప్పారావు — సంగీతం హనుమంతి — పాటలు శ్రీ శ్రీ

చిత్ర సికిందరాబాద్ — రాహత్ హైదరాబాద్ — లక్ష్మి వరంగల్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(Nima) — పూర్ణా రిలీజ్ —

రేపు మధ్యాహ్నం 3 గంటలకు విడుదల!

మన దేశంలో మొదటిసారిగా తెలుగులో తయారైన పూర్తి గేవాకలర్ జంగిల్ చిత్రం

బసంత్ పిక్చర్స్ వారి

జింబో

(తెలుగు)

నటీనటులు: చిత్ర, ఆజాద్, కృష్ణకుమారి, దాదా (పెంపుడు కోతి)

కమల్ టాకీస్ - హైదరాబాద్

(Nima) — చిత్ర రిలీజ్ —

న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, ఆగస్టు 13

నేటి ప్రారంభ ధర	32.00
నేటి ముగింపు ధర	32.01

బొంబాయి, ఆగస్టు 13

జీతాలు పెంచాలన్న తమ కోరికను తెలియ జేయటానికిగాను బొంబాయి పబ్లిక్ వర్క్స్ శాఖ ఉద్యోగులు 800 మంది నేడు సమ్మె చేశారు.

హింద్ టుబాకో అండ్ సిగరెట్ కంపెనీ లిమిటెడ్

516, సుల్తాన్ బజార్, హైదరాబాద్

నోటీసు

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలోను, హాటి 5 సర్ ప్రాంతాలలోను, మా సరుకులకు డిస్ట్రిబ్యూటర్స్‌గా ఉన్న జి.ఎ. గఫూర్ అండ్ సన్స్ వారి (సిద్ధియంబర్ బజార్, హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్) డిస్ట్రిబ్యూటర్ షిప్ 1959 జూలై 30 వ తేదీన అంతమొందింపబడినది.

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలోని అనుమతి పొందిన డీలర్లను కంపని పేరుగా సరుకు అందజేస్తున్నది.

నేడు మధ్యాహ్నం 3-30 గంటలకు

బ్రహ్మాండమైన విడుదల!

నేటి యువకులకు మార్గదర్శకం కాగల చిత్రం

త్యాగశీలాన్ని ప్రతిబింబించే ప్రణయ గాథ

ఫిల్మిస్తాన్ వారి

దీప్ జల్తా రహే

తారాగణం: అభిభట్టాచార్య, రణధీర్, మంజు, రంజన నటించినది.

దర్శకత్వం: దత్తారాజాధికారి | సంగీతం: లోహిత్ | మాటలు: శైలేంద్ర

లిబర్టీ - హైదరాబాద్ | దీపక్ - లాతూర్

(Nima) — ఫిల్మిస్తాన్ రిలీజ్ —

కల్లుగీత సహకార సంఘాలు

(1 వ పేజీ తరువాయి)

మంత్రి సమర్థించారు. తాము సహకార సంఘాల విషయాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నామనీ, నిరక్షరాస్యులై అనుభవం లేని సభ్యుల ప్రయోజనార్థం మార్కెటింగ్ కమిటీలకు సైతం శ్రీ నామినేషన్లు ఇవ్వగలుగుతున్నామనీ మంత్రి వివరించారు.

విడిగా గ్రామ సహకార సంఘాలకు కంట్రాక్టులను కేటాయించే పద్ధతిని ఆయన సమర్థించారు.

"సహకార సంఘాలపై దుమ్మెత్తి పోసే వారు, వాటిని గానీ గీత పనివారిని గానీ చేస్తున్న సేవ మేమీ లేదు. ప్రతిపక్ష సభ్యులలో కొందరు సేవ ప్రసంగాలను పట్టించుకోవలసిన అవసరం లేదు. ఎదుటకంటే వారి ప్రసంగాలన్నీ ఎటో పటుకల పక్షజాలం తప్ప మరేమీ లేదు" అని ఆయన అన్నారు.

కంట్రాక్టుల వేలాన్ని నిలిపివేయాలన్న శ్రీ లచ్చన్న విజ్ఞప్తిని ప్రస్తావించి తమకు నిశ్చిత కార్యక్రమాలేవీ లేవనీ, దాని ప్రకారం మరోరకపు పథకాలను అమలు చేసేదనని ఆయన అన్నారు.

మద్య నిషేధం ప్రసక్తి

వాయిదా తీర్మానంపై చర్చ సందర్భంలో ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు తెలియజేసినదని ఆయన పేర్కొంటూ మద్యనిషేధం మంచి చెడ్డలను ప్రస్తావించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. నరసింహారావు తన ప్రసంగంలో తెలంగాణాకు కూడా మద్యనిషేధాన్ని విస్తరిస్తే ఎన్నైతే కంట్రాక్టుల బాధ ఉండదనీ, తెలంగాణాలో మద్యనిషేధాన్ని అమలు జరిపితే సంతోషిస్తాననీ అన్నారు.

శ్రీ కొండా లక్ష్మణ్ (డిప్యూటీ స్పీకర్) పూర్తిగా మద్యనిషేధాన్ని ప్రవేశ పెడితే కొత్త సమస్యలు రాగలవని అన్నారు. "ఆంధ్రలో పాటుగా అయితే, ఆ పొరపాటే తెలంగాణాలో చెయ్యకూడదు. నిర్ణయం తీసుకోవటానికి కొంత సమయం పట్టుతున్నట్టే విధిస్తున్నాం" అని ఆయన అన్నారు.

సతీష్ సభ్యులు మళ్ళీ బల్లలు గుద్దడం చేశారు.

అయితే మంత్రి శ్రీ సంజీవయ్యగారు తన ప్రసంగంలో మద్యనిషేధం పట్ల ప్రభుత్వ వైఖరి గూర్చి ప్రస్తావించనేలేదు.

కంట్రాక్టర్ల పక్షపాతం ప్రత్యేకంగా గీత కార్మికులు అడిగిన పరిహారాన్ని శ్రీ బద్దం ఎల్లారెడ్డి (కమ్యూనిస్టు) అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరి ఎన్నడూ సరిగా లేదనీ ఆయన విమర్శించారు. ప్రభుత్వపరంగా నిర్ణయాన్ని జిల్లా కాంగ్రెస్ సంఘాలకు తెలియజేసినదని ఆయన పేర్కొంటూ

వచ్చే 26వ తేదీన ఆర్.టి.సి. కార్మికుల సమ్మె

హైదరాబాద్, ఆగస్టు 13

ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌కు చెందిన 6 వేల మంది కార్మికులు ఆగస్టు 26వ తేదీన నిరసన సమ్మె జరపటానికి నిర్ణయించారని ఆర్. టి. సి. ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, కౌన్సిల్‌లో ప్రతిపక్ష నాయకుడు అయిన శ్రీ షఫీఉద్దీన్ మొహియొద్దీన్ నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

బ్యాలెట్ ద్వారా ఉద్యోగుల అభిమతాన్ని తెలుసుకొన్న తర్వాతనే సమ్మె నిర్ణయం జరిగిందనీ, అలాగే ఈ విషయాన్ని గురించి అధికారులకు నోటీసు కూడా ఇవ్వటం జరిగిందనీ ఆయన అన్నారు.

కరువు భత్యంలో సగం భాగాన్ని బేసిక్ వేతనంలో కలపాలి. నిపుణులైన మెకానికల్ వర్కర్లకు ఉన్నత గ్రేడు నివ్వాలి, 10 సంవత్సరాలకు మించిన సర్వీసుకల వెక్కువమంది ఉద్యోగులను శాశ్వత పరచాలి. అనే తమ కోర్కెలను అధికారుల దృష్టికి తీసుకొని రావటానికి ఈ సమ్మె తలపెట్టబడిందని శ్రీ మక్దూం అన్నారు.

ఇతర కోర్కెలు ఈ విధంగ ఉన్నాయి: 1957 తర్వాత నియమించబడిన ఉద్యోగులకోసం నిర్ణయించిన కొత్త వేతనాల స్కేళ్లను రద్దుచేయాలి. సిబ్బందికి గృహవసతి కల్పించాలి. బస్సు సర్వీసుల జాతీయ కరణ ఫలితంగా ఆర్. టి. సి. లోకి తీసుకోబడిన ప్రైవేట్ ఉద్యోగులకు సర్వీసును బట్టి వేయి బేజీ ఇవ్వాలి.

రాజధాని వార్తలు

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ జుబిలీ హాల్‌లో విందుచేస్తారు.

* * *

హైదరాబాద్ హిందీ ప్రచార సభ అధ్వర్యాన గత మంగళవారం నాడు తులసీజయంతి ఉత్సవం జరిగినది. ఉత్సవ సందర్భంగా గోస్వామి తులసీదాస్ రచించిన గీతాలను శ్రీ ప్రియబంధు శర్మ గానం చేసారు. శ్రీ కె. శంకరరావు అధ్యక్షత వహించారు. శ్రీ సత్యనారాయణ గుప్తగారు తులసీదాస్ జీవితాన్ని గూర్చి ప్రసంగించారు.

* * *

సికింద్రాబాద్ మేయర్ శ్రీ ఎస్. సత్యనారాయణగుప్తనేడు రాజభవన్‌లో గవర్నర్ శ్రీ సచార్‌ను కలుసుకొన్నారు.

అనధికార తీర్మానాలు

(1 వ పేజీ తరువాయి)

శ్రీ రంగారెడ్డిగారు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని కౌల్దారీ చట్టాలను కలపి ప్రభుత్వం త్వరలోనే ఒక సమగ్రమైన బిల్లును ప్రవేశ పెట్టబోతున్నదనీ, ప్రస్తుతానికి ఈ బిల్లును ప్రవేశ పెట్టటానికి అనుమతించవలసిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వం తలపెట్టిన బిల్లు చూచాక సిద్ధమైంది. శాసన సభ పద్నాలుగేళ్లలో అది ప్రవేశపెట్టబడుతుందని ఆయన అన్నారు. సభ్యుని ఉద్దేశాలకు ఆ బిల్లు తనుక వ్యతిరేకమైనట్టయితే ఆయన అప్పుడు సవరణలు ప్రవేశపెట్టవచ్చునని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో వైద్యుల కొరతను తీర్చటానికిగాను శుద్ధ ఆయుర్వేదాన్ని ప్రాక్టీస్ చేసే అనుభవజ్ఞులైన వైద్యుల సమిత్తం రెండేళ్ల కోర్సుతో ఒక ఆయుర్వేద కళాశాలను స్థాపించాలని శ్రీ పి. రామచంద్రరావు గారు (ఇండిపెండెంట్) ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ వారు అనుమతించారు. ఆయుర్వేద వైద్యం చాలా మంచిదనీ దాన్ని పునరుద్ధరించి, అన్ని విధాల అభివృద్ధి పర్చాలనీ ఆయన అన్నారు.

తీర్మానాన్ని శ్రీ బావిలాలగోపాల్ అయుర్వేదంలో రెండేళ్ల కోర్సును ప్రవేశ పెట్టాలనటం కొత్త సూచన మేమీ కాదనీ, అయితే దానిమీద వివిధ రకాలైన అభిప్రాయాలు వెల్లడించబడ్డాయనీ అన్నారు. అలోపతి వైద్యంలో కూడా అటువంటి కోర్సును ప్రవేశ పెట్టాలని కొందరు సూచించారు. కాని అఖిల భారత మెడికల్ కౌన్సిల్ దాన్ని అంగీకరించ లేదు.

తీర్మానాన్ని శ్రీ సత్యనారాయణ (ఇండిపెండెంట్) సమర్థించారు. అయితే ఆయుర్వేద వైద్యులు సరోవంగ ఆధునిక వైద్యాన్ని కూడా ప్రాక్టీస్ చేయటం ప్రారంభిస్తే ఆయుర్వేదానికి హానికరమైన అన్యాయం చేసినవారౌతారని ఆయన అన్నారు.

శ్రీ బసవమాణయ్య (ఇండిపెండెంట్) కూడా తీర్మానాన్ని సమర్థించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు దాన్ని అంగీకరించ లేదు.

నేడు మధ్యాహ్నం 12-15కు ప్రత్యేకమైన విడుదల:

ప్రకాశ్ పిక్చర్స్ వారి

గూంజ్ ఉఠీ షెహనాయ్

రాజేంద్రకుమార్, అమితా, అనిల్ గుప్తా, ఐ. ఎస్. జోహార్

దర్శకత్వం: విజయభట్ | సంగీతం: వసంత్ దేశాయ్

ప్రభాత్
హైదరాబాద్
ఫోన్: 34549
ఆటల సమయాలు:
12-15, 3-15, 6-15, 9-30
సోమవారంనుంచి 3 ఆటలు:
3-15, 6-15, 9-30

ప్యారడైజ్
సికింద్రాబాద్
ఫోన్: 6964
ఆటల సమయాలు:
3-15, 6-15, 9-30
సోమవారంనుంచి 2 ఆటలు:
6-15, 9-30

ఉన్నత తరగతులకు ఎడ్వాన్స్‌బుకింగ్

— ఫేమస్ పిక్చర్స్ రిలీజ్ —

(Nima)

టిబెట్‌లో భారతజాతీయుల ఇబ్బందులు

(1 వ పేజీ తరువాయి)

శ్రీ నెహ్రూ వివరించారు. అయితే చైనీస్ అధికారులు దానికి అంగీకరించటంలేదు. వారంతా టిబెట్‌లో చాలా కాలం నుంచి ఉంటున్నారనీ, వారిని చైనా జాతీయులుగానే పరిగణించాలని వారు అంటున్నారట.

దీని ఫలితంగా భారత దేశంలోని తమ స్వస్థలాలకు వారు తిరుగుకోవటం కష్టం కావచ్చునని శ్రీ నెహ్రూ అన్నారు.

దీనికి ముందు శ్రీమతి లక్ష్మీ మీనన్ శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా టిబెట్‌లో ఇటీవల జరిగిన సంఘటనల తర్వాత అక్కడ ఉన్న భారతీయ వ్యాపారస్తులు వివిధ రకాలైన కష్టాలను ఎదుర్కోవలసి వస్తోందనీ, అయితే వారిని తిరిగి భారత దేశం వెళ్ళిపోవలసినదిగా బలవంత పెట్టటం మట్టుకు జరగటం లేదనీ అన్నారు.

భారతీయ వ్యాపారస్తులపై రకరకాల నిర్బంధాలు ప్రవేశ పెట్టబడుతున్నాయి. వాటిఫలంగా వారు వ్యాపారం సాగించుకోవటం కష్టమైపోతోందని శ్రీమతి లక్ష్మీ మీనన్ అన్నారు.

శ్రీ బి. కె. పి: కృష్ణ: అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకారం ఒకమనిషి జాతీయత అతని నివాసాన్ని బట్టి మాత్రమే గాక ఒక దేశీయుడుగా తన జాతీయతను అతడు స్వయంగా నిర్ణయించుకోవటాన్ని బట్టి, అతడు అంగీకరించటాన్ని బట్టి ఉంటుంది. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం ఈ సూత్రాన్ని అంగీకరిస్తుందా? లేక వారు మరో సూత్రాన్ని చైనా అనుసరించదల్చుకొన్నారా?

శ్రీమతి మీనన్: ఈ సూత్రాన్ని చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం అంగీకరించేదీ లేనిదీ నాకు తెలియదు. కాకపోతే పై వ్యక్తులకు సంబంధించినంతమట్టుకు ఉన్న పరిస్థితి ఏమిటో తెలియజేశాను. లండన్ ముస్లిములను, లండన్ బౌద్ధులను భారత జాతీయులుగా చైనావారు అంగీకరించడం లేదు.

ప్రకటన

నేడు ఉదయం 9-50 గంటలకు 5, ఘాస్‌మండీ, సికిందరాబాద్ లో మా డిస్ట్రిబ్యూషన్ కార్యాలయాన్ని 1959 సంవత్సరపు "హిట్" చిత్రాలతో ప్రారంభించుచున్నామని ప్రకటించడానికి సంతోషిస్తున్నాము.

చిత్రలేఖ పిక్చర్స్

మోషన్ పిక్చర్ డిస్ట్రిబ్యూటర్స్

5, ఘాస్‌మండీ, సికిందరాబాద్.

నేడే చూడండి!

ఆంధ్రప్రదేశ్ అన్నిముఖ్య కేంద్రములలో

రాజ్యం పిక్చర్స్

కృష్ణలీలలు

కెమెరా: M.A. రహమాన్ · W.R. సుబ్బారావు. | ఆర్టు: T.V.S. శర్మ · వాలి

కథ-మాటలు: సీతారామబ్రహ్మం | పాటలు: ఆరుద్ర, కొసరాజు · సీతారామబ్రహ్మం

నృత్యం: పెంపటి

సంగీతం: దక్షిణా మూర్తి | డైరెక్షన్: జంపన M.A.B.ED

ప్రొడ్యూసర్: రాజ్యం

ఆంధ్రప్రదేశ్....నవయుగ

PRASADS

నటీనటులు: రంగారావు, రేలంగి, గుమ్మడి, సూరిబాబు, పద్మనాభం, కుటుంబరావు, నల్లరామమూర్తి, బాలకృష్ణ, లక్ష్మీరాజ్యం, సంధ్య, సూర్యకాంతం, రీటా, బేబి ఉమ

డాన్సులు: కుమారిలాలక్ష్మణ్, సాయిసుబ్బలక్ష్మి, ఇ. వి. సరోజ, కుచలకుమారి

ప్యాలెస్ హైదరాబాద్ | **రాజేశ్వర్** సికిందరాబాద్ | **రామా** వరంగల్

(TRUPIX)

మొదటి రెండు థియేటర్లలో నేడు 3 ఆటలు: 2-20, 6-00, 9-30. రెండు థియేటర్లలో శనివారం, ఆదివారం 4 ఆటలు: ఉ॥ 11-30, మ॥ 2-30, 6-00, 9-30

సోమవారం 17 వ తేదీనుంచి గురువారం 20వ తేదీవరకు రెండు థియేటర్లలో మధ్యాహ్నం 2-30 గంటలకు మ్యాటినీ

Edited by Sri K.S. Subrahmanyam, Published by Smt. Sita Yudhvir, and Printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad-Dn.